# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 26.11.2024 | 24 క్యారెట్లు 79,315.00 | కిలో వెండి 99,856.00 | 30 °C | సంపుటి:3 | సంచిక:34

www.vishalabharati.com




# పార్లమెంటులో గూండాయిజం

- సభలో గందరగోళం సృష్టిస్తున్నారు
- చర్చలు జరగకుండా ఆపుతున్నారు
- కొత్త సభ్యులకు మాట్లాడే చాన్స్ రావడం లేదు
- ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు

**విశాలభారతి, నేషనల్‌బ్యూరో:**

శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు. 'ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం. 2025 కోసం దేశం

..మిగతా 2 లో



# రూ.100 కోట్లు మాకొద్దు

## అదానీకి సీఎం రేవంత్‌షాక్

- బీఆర్ఎస్ లీడర్లకు బుద్ధి ఉందా?
- తెలంగాణ ఇమేజ్ డ్యామేజ్ చేస్తారా?
- వాళ్ల హయాంలో అదానీతో ఒప్పందలు చేసుకోలేదా?
- వివరాలు బయట పెడతా విచారణకు సిద్ధమేనా?
- నేను బరాబర్ ఢిల్లీకి పోతా .. అయితే ఏంటి?
- ఫామ్ హౌస్‌లో పడుకుంటే పనులవుతాయా?
- నేను ఏం చేసినా తెలంగాణ కోసమే
- జైలుకెళ్లేందుకు కేటీఆర్ తహతహలాడుతున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వ్యాపారవేత్త గౌతం అదానీకి తెలంగాణ ప్రాజెక్టులు కట్టబెడుతుందని ప్రతిపక్షాలు చేసిన విమర్శలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చెప్పిన సూచన ప్రకారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టే ప్రాజెక్టులకు టెండర్లలో ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతే కానీ అదానీకి టెండర్లు ఇవ్వాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం కాదన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అదానీ సంస్థ ఇస్తామన్న డబ్బులను తాము నిరాకరించామని సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సీఎస్ఆర్ కింద అదానీ గ్రూప్ రూ.100 కోట్లు ప్రభుత్వానికి ఇస్తామని చెప్పగా, అదానీ డబ్బు తెలంగాణ ప్రభుత్వానికి వద్దు అని అదానీ (అదాని ఫౌండేషన్ ఛైర్మన్) కి అధికారి జయేష్ రంజన్ లేఖ సైతం రాసినట్లు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ 100 కోట్లు ఆఫర్ చేయడం తెలిసిందే. నిన్ననే లేఖ రాశామని చెప్పిన రేవంత్ రెడ్డి, తాజా ఢిల్లీ పర్యటనకు ఎలాంటి

..మిగతా 3 లో


## 100 కోట్లు సరే ఒప్పందాల సంగతేంటి?

- వెనక్కి తీసేసుకుంటారా?..అదానీకి ఇచ్చిన డిస్కంల సంగతి ఏం చేస్తారు?
- అదానీతో ఢిల్లీలో రాహుల్ పోరాటం.. రాష్ట్రంలో రేవంత్ దోస్తీ
- మాజీ మంత్రి హరీశ్ రావు కీలక వ్యాఖ్యలు

..మిగతా 2 లో

# మహా సీఎంగా ఫడ్నవీస్?

- దాదాపు ఖరారయ్యే చాన్స్
- నేడు అధికారిక ప్రకటన వెలువడే చాన్స్
- గట్టిగా ప్రయత్నం చేస్తున్న షిండే
- సీఎం పోస్టు కోసం బీజేపీ పట్టు



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మహా వికాస్ ఆఘాడీ కూటమిని మట్టికరిపించి.. అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వ ఏర్పాటుపై ఇప్పుడు బీజేపీ, షిండే శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీలు తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. కానీ ముఖ్యమంత్రి ఎవరు అనేదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇక దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం అవుతారని బీజేపీ నేతలు, కార్యకర్తలు చెబుతుండగా.. ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేనే

..మిగతా 2 లో

# సీఎస్‌పై ఐఏఎస్‌ల గుర్రు..!

- శాంతికుమారి టార్గెట్‌గా రహస్య సమావేశం
- తమ సమస్యలు పట్టించుకోవడం లేదని ఫైర్
- ప్రభుత్వ నిర్ణయాలకు ఐఏఎస్‌లు బలికావడంపై ఆందోళన
- కొడంగల్ ఘటనపై సీఎస్ స్పందిం చలేదని ఆగ్రహం
- కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కొడంగల్‌లో కలెక్టర్‌పై దాడి, ఇతర ఘటనల నేపథ్యంలో తెలంగాణ ఐఏఎస్ అధికారులు అలర్ట్ అయ్యారు. ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం టార్గెట్ గా రహస్య సమావేశం నిర్వహించిన ఐఏఎస్‌లు తాజాగా సీఎస్ శాంతి కుమారిని టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇకపై ప్రభుత్వ పెద్దలతో పాటు, పై అధికారుల మౌఖిక

..మిగతా 2 లో



# పాన్ 2.0 ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం

- రూ.1435 కోట్లు కేటాయింపు
- ప్రకృతి వ్యవసాయానికి రూ.2481 కోట్లు
- రూ.2750 కోట్లతో అటల్ ఇన్నోవేషన్ మిషన్
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

2 లో

# చికెన్ తింటే డేంజర్

- ఫారం కోళ్లలో భయంకరమైన బ్యాక్టీరియా
- తెలంగాణ, కేరళలోలోనే అత్యధికం
- మోతాదు మించి యాంటీ బయాటిక్ ఇంజక్షన్లు
- రెండు రాష్ట్రాల్లోని 47 పౌల్ట్రీ ఫామ్స్ లోని 131 శాంపిళ్ల సేకరణ
- పరిశోధనలో భయంకరమైన బ్యాక్టీరియా గుర్తింపు
- అధిక ఉష్ణోగ్రతలో ఉడికిస్తేనే సేఫ్
- లేదంటే ముప్పు తప్పదంటున్న పరిశోధకులు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఆదివారం వచ్చిందంటే నాన్ వెజ్ లేనిదే చాలా మందికి ముద్ద దిగదు. అందులోనూ నాన్ వెజిటేరియన్లకు చికెన్ అంటే చాలా ఇష్టం. అయితే ఇక నుంచి చికెన్ తినేవారు జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే బాయిలర్ కోళ్లలో భయంకరమైన బ్యాక్టీరియా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. తెలంగాణ, కేరళలో అమ్మే బాయిలర్ కోళ్లలో యాంటీ బయోటిక్స్‌ను తట్టుకునే బ్యాక్టీరియా పెరుగుతోందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ (ఎన్ఐఎన్) సైంటిస్టులు హెచ్చరించారు. చికెన్ తినేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**బాగా ఉడికించి తింటేనే బెటర్..**

చాలా మంది పౌల్ట్రీ ఫామ్స్ వాళ్లు అవసరమున్నా లేకపోయినా కోళ్లకు యాంటీ బయాటిక్ ఇంజక్షన్లు ఇస్తున్నారు. దీంతో కోళ్లల్లో యాంటీ మైక్రోబయల్

..మిగతా 2 లో





# ప్రాణం తీసిన కలుషిత ఆహారం

- చికిత్స పొందుతూ విద్యార్థిని శైలజ మృతి
- అక్టోబర్ 30న ఆశ్రమోన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్
- అస్వస్థతకు గురైన 60 మంది విద్యార్థులు
- ముగ్గురి పరిస్థితి విషమించడంతో నిమ్స్‌కు తరలింపు
- కోలుకున్న ఇద్దరు బాలికలు.. ఒకరు మృతి
- శైలజ మృతి ప్రభుత్వ హత్యేనన్న హరీష్‌రావు
- అసమర్ధ పాలనకు మరో పేద బిడ్డ బలి: ఎమ్మెల్సీ కవిత

2 లో

# సర్కార్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం..

## నియంతకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు రెడీ


- మానుకోట నుంచే పోరాటం స్టార్ట్ చేస్తున్నాం
- 28 సార్లు ఢిల్లీ పోయి 28 రూపాయలైనా తెచ్చావా?
- సొంత నియోజకవర్గంలో జనం పోరాడుతున్నారు
- వాళ్ల గోడు వినే ఓపిక ముఖ్యమంత్రికి లేదా?
- ఆడబిడ్డలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నాడు
- మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్ధాలు చెప్పాడు
- అందుకే అక్కడి మహిళలు బుద్ధి చెప్పారు
- మానుకోట మహాధర్నాలో కేటీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ఉద్యమంలో మానుకోటకు ప్రత్యేక స్థానం ఉందని.. 14 ఏళ్ల కిందట కీలక మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ మహాధర్నాలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంత రేవంత్‌కు బుద్ధి చెప్పేందుకు అదే మానుకోట సిద్ధమైందని అన్నారు. 'కొడంగల్‌లో 9 నెలలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు తిరగబడ్డారు. 3 వేల ఎకరాలను

..మిగతా 3 లో



# జనవరి నుంచి పింఛన్ల పెంపు

- డిసెంబర్ నెలాఖరుకు రైతు భరోసా
- కసరత్తు చేస్తున్న రేవంత్ సర్కార్
- రెండు పథకాల అమలు తర్వాతే స్థానిక ఎన్నికలు
- ఏడాది పాలన నేపథ్యంలో హామీల అమలుకు ప్లాన్

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
26.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



# పార్లమెంటులో గూండాయిజం

మొదటిపేజీ తరువాయి: సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం" అని మోడీ మీడియాతో మాట్లాడారు. "ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరు" అని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు "ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం.

# మహా సీఎంగా ఫడ్నవీస్?



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మళ్లీ సీఎం పీఠంపై కూర్చుంటారని షిండే శివసేన వర్గం పేర్కొంటోంది. ఎక్కువ సీట్లు వచ్చిన పార్టీకే సీఎం పదవి ఇవ్వాల్సిన రూల్ ఏమీ లేదని.. ఇప్పటికే సీఎం ఏక్‌నాథ్ షిండేనే.. ఎన్నికల ఫలితాల వెల్లడి రోజు పేర్కొనడం గమనార్హం. ఇక అజిత్ పవార్ సీఎం కావాలని.. ఆయన వర్గం ఎన్సీపీ నేతలు డిమాండ్ చేస్తుండటం విశేషం.

ఇక మహారాష్ట్ర అసెంబ్లీ గడువు రేపటితో ముగియనుంది. దీంతో ఆలోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే సీఎం ఎంపిక రసవత్తరంగా మారింది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే అజిత్ పవార్ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. సీఎం ఎవరు అనేదానిపై దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండేల్లో.. దేవేంద్ర ఫడ్నవీస్ వైపే అజిత్ పవార్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా తన వర్గం ఎమ్మెల్యేలతో అజిత్ పవార్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలంతా మద్దతు పలికినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి సీటు ఎవరికి అని నిర్ణయించడానికి ఏదైనా ఫార్ములాను అనుసరిస్తున్నారా అని మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించిన అజిత్ పవార్.. అలాంటిదేమీ లేదని తెలిపారు. బీజేపీ నుంచి ఫడ్నవీస్‌ను, శివసేన నుంచి ఏక్‌నాథ్ షిండే, తన పార్టీ తరపున తాను.. అసెంబ్లీలో ఆయా పార్టీల నేతగా ఎన్నికున్నారని పేర్కొన్న అజిత్ పవార్.. తాము ముగ్గురం కూర్చొని సీఎం సీటు గురించి మాట్లాడుకుంటామని వెల్లడించారు. మంగళవారంతో మహారాష్ట్ర శాసనసభ గడువు ముగిసేలోపు.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకపోతే రాష్ట్రపతి పాలన విధించే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మహాయుతి వేగంగా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌లతో బీజేపీ అగ్రనేత, కేంద్రమంత్రి అమిత్ షా భేటీ కానున్నారు. రొటేషన్ పద్ధతిలో ముఖ్యమంత్రి పదవి కేటాయించడంపైనా ఈ భేటీలో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. శనివారం విడుదలైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 చోట్ల విజయం సాధించింది. ఈ నేపథ్యంలోనే మేజిక్ ఫిగర్ 145కు 13 సీట్ల దూరంలో ఆగిపోయింది. ఇక కూటమిలో ఉన్న ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఇద్దరిలో ఎవరు మద్దతిచ్చినా దేవేంద్ర ఫడ్నవీస్ సీఎం కావడానికి అవకాశాలున్నాయి. ఇక ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన పార్టీకి 57, అజిత్ పవార్ ఎన్సీపీ 41 సీట్లు సాధించాయి

# 100 కోట్లు సరే ఒప్పందాల సంగతేంటి?

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన నేపథ్యంలోనే.. బీఆర్ఎస్ నేతలు తమదైన స్టైల్‌లో సీఎంకు, ప్రభుత్వానికి ప్రశ్నలు విసురుతున్నారు. యూనివర్సిటీకి ఇచ్చిన రూ.100 కోట్లను వద్దని చెప్పిన విషయాన్ని పక్కనపెడితే.. మరి తెలంగాణ ప్రభుత్వంతో, అదానీ గ్రూప్ కంపెనీలు కుదుర్చుకున్న ఒప్పందాల సంగతి ఏంటని నిలదీస్తున్నారు. గతంలో దావోస్‌లో అదానీ గ్రూప్‌తో చేసుకున్న రూ.12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్ రావు ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. అంతేకాకుండా తెలంగాణలోని డిస్కంలను అదానీ గ్రూప్‌కు అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు చేస్తున్న కుట్రల మాటేమిటి అని మండిపడ్డారు.

20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో అదానీ గ్రూప్ వస్తే.. తాము మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించినట్లు హరీష్ రావు గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం రెండు నాలుకల విధానాన్ని పాటిస్తోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే.. గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్న అదానీతో.. రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రస్తుతం అదానీతో అవినీతి బయటికి రాగానే మాట మార్చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా అదానీ గ్రూప్‌తో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.కొన్ని రోజుల క్రితం.. అదానీ గ్రూపు.. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి రూ. 100 కోట్ల విరాళాన్ని ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే తాజాగా అదానీ గ్రూప్‌పై లంచం ఆరోపణలు రావడం, అమెరికాలో కేసు నమోదు కావడం దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాల్లో తీవ్ర సంచలనం రేపుతున్న వేళ.. దేశంలో ఇండియా, ఎన్డీఏ కూటముల మధ్య తీవ్ర విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. బీజేపీకి, అదానీకి మధ్య సంబంధాన్ని చెబుతూ తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్న వేళ.. అదానీ గ్రూప్ ప్రకటించిన విరాళాన్ని తెలంగాణ సర్కార్ విరమించుకుంది.

# సీఎస్‌పై ఐఏఎస్‌ల గుర్రు..!

మొదటిపేజీ తరువాయి

ఆదేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పాటించరాదని, ఏ పనైనా నిబంధనల ప్రకారమే చేయాలని నిశ్చయించుకున్నట్టు సమాచారం. ఈ మేరకు కొందరు ఐఏఎస్ అధికారులు రహస్యంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించడంతో పాటు మౌఖిక ఆదేశాలతో పనిచేయరాదని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. గతంలోనే ఒకసారి శంషాబాద్ సమీపంలోని ఒక స్టార్ హోటల్లో సమావేశమైన ఐఏఎస్ అధికారులు మంత్రులు ఇచ్చే మౌఖిక ఆదేశాలను అమలు చేసి ఇబ్బందుల్లో పడకూడదని నిర్ణయించుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన కాళేశ్వరం నిర్మాణం, ఈకార్ రేసింగ్, భూముల కేటాయింపులు తదితర విషయాల్లో మాజీ మాజీ సీఎస్ సోమేశ్ కుమార్, అర్వింద్ కుమార్, అమోయ్ కుమార్ తదితరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కొడంగల్‌లో దాడి నుంచి కలెక్టర్ తృటిలో బయటపడగలిగారని, ఒకవేళ ఆయనకు సీరియస్‌గా ఇంకేదైనా జరిగి ఉంటే పరిస్థితి ఏమిటని వారు ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ విషయంలో సీఎస్ పెద్దగా స్పందించలేదని అధికారులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల అధికారులు బలవుతున్నారని వారు వాపోతున్నారు. ప్రభుత్వాలు ఉంటాయి పోతాయి కానీ అధికారుల ఉద్యోగాలు శాశ్వతం అనే విషయాన్ని గుర్తించాలని వారు అంటున్నారు.

ఈ విషయాలన్ని సీఎస్ శాంతికుమారి దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఆమె పట్టించుకోవడం లేదని ఐఏఎస్‌లు గుర్రుగా ఉన్నారట. ప్రభుత్వానికి, అధికారులకు మధ్య సంధానకర్తగా ఉండాల్సిన ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అధికారులు ఆరోపిస్తున్నారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి కూడా సీఎస్ సహకరించడం లేదని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక తన ఇష్టారీతిన బదిలీలు చేస్తున్నారని వాపోతున్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం సాగుతోంది. అవసరమైతే సీఎస్‌ను మార్చాలన్న ప్రతిపాదన తీసుకువచ్చేందుకు కూడా వారు సిద్ధమైనట్లు తెలుస్తోంది.





# మార్కెట్లలో దళారీ వ్యవస్థ లేకుండా చేద్దాం

- రైతులతో సమన్వయంతో ముందుకు సాగాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరు
- గిరిజనులతో కలిసి సాంప్రదాయ నృత్యాలు

విశాలభారతి, పాలకుర్తి:

వ్యవసాయ మార్కెట్లలో దళారీ వ్యవస్థ లేకుండా కృషి చేసేందుకు నూతన పాలకవర్గాలు చర్యలు తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. సోమవారం నాడు పాలకుర్తి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన లావుడ్య మంజుల భాస్కర్, వైస్ చైర్మన్ అనుమూల మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో పాటు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డా, రామచంద్రు నాయక్, తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు పాలకుర్తి మండల కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి గిరిజన సాంప్రదాయాలతో నృత్యాలు చేశారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి.

**ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుందన్నారు. నూతనంగా నియమితులైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు, రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు, మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, దళారుల వ్యవస్థ లేకుండా చేయాలన్నారు. రైతును రాజుగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధు సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచిందన్నారు. కొడకండ్ల వ్యవసాయ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదితున్నానని తెలిపారు, బీఆర్ఎస్ విధ్వస పాలనా నుండి రాష్ట్రం ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్, డా, లక్ష్మి నారాయణ, నియోజకవర్గ నాయకులు, బ్లాక్, మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన కలుషిత ఆహారం

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న కుమురంభీం జిల్లా వాంకిడి ఆశ్రమోన్నత పాఠశాల విద్యార్థిని శైలజ (16) మృతి చెందింది. అక్టోబరు 30న పాఠశాలలో భోజనం చేసిన తర్వాత దాదాపు 60 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. విరేచనాలు, వాంతులు అవ్వడంతో వారందరినీ సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమించడంతో నవంబర్ 5న మెరుగైన వైద్యం కోసం పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు బాలికలు పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేశారు. సి.శైలజ (16)కు అప్పటినుంచి వెంటిలేటర్‌పైనే చికిత్స అందిస్తూ వచ్చారు. చికిత్సకు శరీరం సహకరించడం లేదని, పరిస్థితి విషమించడంతో సోమవారం మధ్యాహ్నం బాలిక మృతి చెందినట్లు ఆస్పత్రి వైద్యులు ప్రకటించారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

**50లక్షల పరిహారం ఇవ్వాలి: హరీశ్‌రావు**

విద్యార్థిని శైలజ (16) మృతిపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం గిరిజన బిడ్డకు శాపంగా మారిందన్నారు. విషాహారంతో విద్యార్థిని ప్రాణం పోవడం కలచివేసిందని తెలిపారు. శైలజ ప్రాణాలు బలిగొన్న పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని విమర్శించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు భరోసా ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆమె మరణాన్ని దాచేందుకు ప్రభుత్వం యత్నించిందని.. బాలిక కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**అసమర్థ పాలనకు మరో ప్రాణం బలి: ఎమ్మెల్సీ కవిత**

వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ మృతిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పరిపాలన మరో పేదబిడ్డ ప్రాణం తీసిందని, కన్నతల్లికి కడుపు కోత మిగిల్చిందని కవిత మండిపడ్డారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం వల్ల అస్వస్థతకు గురై 20 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి శైలజ మరణ వార్త తనను ఎంతగానో కలచి వేసిందన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం వందలాది ప్రాణాలు బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ... కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో సంక్షేమ పాఠశాలలో కనీసం బుక్కెడు బువ్వ కూడా పెట్టకుండా, పదకొండు నెలల్లో 43 మంది విద్యార్థుల ప్రాణాలు తీసిందని ఆరోపించారు.

# పాన్ 2.0 ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాన్ 2.0 ద్వారా పాన్‌కార్డు ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. ఆదాయపు పన్ను శాఖకు చెందిన పాన్ 2.0 ప్రాజెక్ట్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సోమవారం ప్రకటించారు. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అనంతరం కేబినెట్ నిర్ణయాలను అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.పాన్‌కార్డు ఆధునీకరణకు కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పాన్ కార్డు 2.0తో డిజిటల్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డుల పంపిణీ చేస్తామన్నారు. పేపర్‌లెస్, ఆన్‌లైన్ విధానంలో కొత్త పాన్‌కార్డు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే అటల్ ఇన్నోవేషన్ మిషన్ 2.0కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అటల్ పథకానికి 2,750 కోట్ల రూపాయలు కేటాయించింది. ప్రాంతీయ భాషల్లో ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వనుంది. వన్ నేషన్‌వన్ సబ్‌స్క్రిప్షన్ పథకానికి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. సబ్‌స్క్రిప్షన్ పథకానికి రూ.6వేల కోట్లు కేటాయించారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో సౌరవిద్యుత్ కేంద్రానికి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా సేంద్రీయ వ్యవసాయానికి ప్రోత్సాహం అందించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. నేషనల్ మిషన్ ఆఫ్ నేచురల్ ఫార్మింగ్‌కు ఆమోదం తెలిపింది.



# చికెన్ తింటే డేంజర్

మొదటిపేజీ తరువాయి

రెసిస్టెన్స్ పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కోళ్ల మాంసం తింటే ప్రమాదం తప్పదని హెచ్చరిస్తున్నారు. అందుకే మాంసాన్ని బాగా ఉడికించాలని చెబుతున్నారు. అయినప్పటికీ జాగ్రత్త అవసరమని చెబుతున్నారు. ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు కేరళను సౌత్ జోన్ గా, తెలంగాణను సెంట్రల్ జోన్ గా విభజించి ఈ అధ్యయనం నిర్వహించారు.

**పరిశోధనలో భయంకర నిజాలు..**

రెండు రాష్ట్రాల్లోని 47 పౌల్ట్రీఫామ్స్‌లోని 131 శాంపిళ్ల (కోడి రెట్టల)ను సేకరించారు. వాటి నుంచి డీఎన్ఏను వేరు చేసి పరిశోధించారు. పరిశోధనలో కోళ్లలో భయంకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందని తేల్చారు. కోళ్ల రెట్టలో విరేచనాలకు కారణమయ్యే ఈకోలి, చర్మ వ్యాధులకు కారణమయ్యే స్టెఫిలోకాకస్ ఆరియస్‌తో పాటు క్లాస్ట్రిడియం పెర్‌ఫ్రింజెన్స్, క్లెబ్సియెల్లా ఎంటరోకోకస్ ఫెకాలిస్, సూడోమోనాస్ ఎరుగినోసా, బాక్టీరియోడ్స్ ఫ్రాజిల్స్ వంటి హానికరమైన బ్యాక్టీరియాకు సంబంధించి ఆనవాళ్లు ఉన్నట్లు తేల్చారు. ఈ బ్యాక్టీరియా మానవ శరీరంలోకి ప్రవేశిస్తే వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. ఈ బ్యాక్టీరియాలన్నీ యాంటీ బయాటిక్ ట్రీట్‌మెంట్ కు సవాల్ విసురుతాయని ఎన్ఐఎన్ డ్రగ్స్ సేఫ్టీ డివిజన్ సైంటిస్టులు డాక్టర్ షోబీ వేలేరి, సంయుక్త కుమార్ రెడ్డి తెలిపారు. ఇలాంటి చికెన్‌ను అధిక ఉష్ణోగ్రతలో ఉడికించడం ద్వారా వీటిలో 95 శాతం బ్యాక్టీరియా నాశనమవుతుందని చెప్పారు. తెలంగాణతో పోలిస్తే కేరళలోనే యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) జన్యువు తీవ్రత ఎక్కువగా ఉన్నట్టు కనుగొన్నారు.

**ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలన్న నిపుణులు**

యాంటీ బయాటిక్స్ కు ఏఎంఆర్ సవాల్ విసురుతుందని ఈ రీసెర్చ్ కు నేతృత్వం వహించిన డాక్టర్ షోబీ వేలేరి అన్నారు. "కేరళ, తెలంగాణలోని పలు పౌల్ట్రీ ఫామ్ ల నుంచి కోడి రెట్ట సేకరించాం. ఇందులో జన్యు సంబంధమైన డీఎన్ఏను వేరు చేశాం. ఇందులో ప్రాణాంతక బ్యాక్టీరియా జన్యువులు యాంటీ బయాటిక్స్ ను తట్టుకునే అదనపు పొరను కలిగి ఉండడం గుర్తించారు. ఈ బ్యాక్టీరియా న్యుమోనియా, కలరా, ఫుడ్ పాయిజనింగ్ వంటి తీవ్రమైన అనారోగ్యానికి గురి చేసి ట్రీట్ మెంట్ కు సవాల్ గా మారనుంది" అని పేర్కొన్నారు. ప్రజారోగ్యానికి హాని కలిగించే యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) పర్యావరణ వ్యవస్థలో వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం తక్షణమే అరికట్టాల్సి ఉందన్నారు. కాగా, సైంటిస్టులు డాక్టర్ షోబీ వేలేరి, డాక్టర్ అజ్మల్ అజీమ్, పర్తి సాగర్, నేరెళ్లపల్లి సంయుక్త కుమార్ రెడ్డి రాసిన ఈ రీసెర్చ్ పేపర్ 'కంపారిటివ్ ఇమ్యునాలజీ, మైక్రోబయాలజీ అండ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్' అనే ఇంటర్నేషనల్ జర్నల్ లో 'ది యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ ప్రొఫైల్ ఇన్ పౌల్ట్రీ ఆఫ్ సెంట్రల్ అండ్ సౌతెర్న్ ఇండియా ఈజ్ ఎవాల్వింగ్ డిస్టింక్ట్ ఫీచర్స్' అనే శీర్షికతో ఈ నెలలో పబ్లిష్ అయింది. సో ఫారం కోళ్లు తినడం మంచిది కాదని తెలిసినా.. చాలా మంది తినకుండా ఉండలేకపోతున్నారు. ఒక వేళ తిన్నా బాగా ఉడికించి తింటేనే బెటర్.. లేదంటే రోగాల ముప్పు బారిన పడక తప్పదు.



## సర్వే పేరిట సంక్షేమ పథకాలు ఎగ్గొడితే బీఆర్ఎస్ ఊరుకోదు

- మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

బాల్కొండ,విశాలభారతి

సర్వే పేరిట,టివి,ఫ్రిడ్జ్,స్కూటర్ లాంటి సాధారణ అంశాలను పరిగణలోకి తీసుకుని సంక్షేమ పథకాలు ప్రజలకు ఎగ్గొట్టే ప్రయత్నం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే వేముల స్వంత గ్రామమైన వేల్పూర్ లో ఆయన కులగణన సర్వేలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్వే చేయడానికి వచ్చిన అధికారులకు నాడు ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను వ్యతిరేకిస్తూ మాట్లాడిన వీడియోను చూపించి ఇప్పుడు ఎలా రేవంత్ రెడ్డి సర్వే చేపడుతున్నారని, అలాగే రాజ్యాంగం ద్వారా సంక్రమించిన గోప్యత హక్కుల విరుద్ధంగా ఆస్తులు, అంతస్తులు,వాహనాలు తదితర స్థిర చర ఆస్తుల వివరాలు ఎలా సేకరిస్తారని ప్రశ్నించారు.నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేను తప్పు అంటూ వివరాలు సేకరించడానికి అడ్డమైన వాళ్ళను ఇంటికి పంపిస్తారా అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పిన తర్వాత వ్యక్తిగత వివరాలు సేకరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గడువులోపు సర్వే పూర్తి చేయాలనే ఆతృతలో తప్పులు దొర్లే ప్రమాదం ఉందని పేద బడుగు బలహీనవర్గాలతో పాటు మైనారిటీలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సర్వే ద్వారా ప్రజలకు సరైన న్యాయం దక్కేలా వివరాలు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.



## యోగతో ఆరోగ్యం సంపూర్ణం

బాల్కొండ,విశాలభారతి

యోగతోనే ఆరోగ్యం సంపూర్ణమని యోగ గురువు అనంతరావు అన్నారు.భీమ్‌గల్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ప్రతిరోజూ ఉదయం యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా యోగ గురువు అనంతరావు మాట్లాడుతూ ప్రతి దినం యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని రకరకాల రోగాలకు యోగాతో పరిష్కారం పొందావచ్చని తెలిపారు.వెన్ను లేదా మెడ నొప్పి, నిద్ర సమస్యలు,తలనొప్పి, మాదకద్రవ్యాల దుర్వినియోగం,ఏకాగ్రత అసమర్థతతో సహా అనేక విధాలుగా ఒత్తిడి బహిర్గతమవుతుందని తెలిపారు. అదేవిధంగా యోగలో భాగంగా ప్రతి ఆదివారం లింబాద్రిగుట్ట లేదా మోతే రాజరాజేశ్వర గుట్ట గిరి ప్రదక్షిణ చేయడం జరుగుతుందని, అందరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ యోగ చేయాలని తెలిపారు.

## రూ.100 కోట్లు మాకొద్దు

మొదటిపేజీ తరువాయి

రాజకీయ ప్రాధాన్యత లేదన్నారు. కేసుల మాఫీ కోసం, పైరవీల కోసం ఢిల్లీ వెళ్లే రకం తాము కాదన్నారు. అదానీతో వివాదానికి తెలంగాణ ప్రభుత్వానికి ఏ సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు.

**ఢిల్లీ పర్యటనపై వార్తలపై రేవంత్ రెడ్డి సెటైర్లు**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 26వసారి ఢిల్లీకి వెళ్తున్నారని, 27వ సారి వెళ్తున్నాని మీడియాలో, సోషల్ మీడియాలో జరిగే ప్రచారంపై సెటైర్లు వేశారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్తున్నారు, మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు జరిపేందుకు వెళ్తున్నారని.. ఢిల్లీకి వెళ్లే ప్రతిసారి ప్రచారం జరుగుతోందన్నారు. తాజాగా వెళ్తున్న ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహ వేడుకకు హాజరు కావడానికి ఢిల్లీకి వెళ్తున్నట్లు తెలిపారు. గతంలోనూ పలు రాజకీయేతర కార్యక్రమాలకు హాజరు కావడానికి ఢిల్లీకి వెళ్లానన్నారు. అంతేకానీ తాను కేసుల మాఫీ కోసమో, ఎవరితోనో పైరవీ కోసమే ఢిల్లీకి వెళ్లడం లేదంటూ బీఆర్ఎస్ నేతలపై సెటైర్లు వేశారు.

**అదానీతో కేసీఆర్ భేటీ నిజం కాదా..?**

తెలంగాణకు ఆహ్వానించింది బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని రేవంత్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో పలు ప్రాజెక్టులను అదానీ గ్రూపునకు ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. అదానీతో కేసీఆర్ దిగిన ఓ ఫొటోను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు చూపిస్తూ.. వంగి వంగి దండాలు పెడుతున్న వ్యక్తి మీకు తెలుసా అని అడిగారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం ఎన్నిసార్లయిన ఢిల్లీకి వెళ్తానని, రాష్ట్ర ప్రయోజనాల కోసం వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రానికి నిధులు తేలేదంటారు, ఢిల్లీ పర్యటనకు వెళ్తే దుష్ప్రచారం చేయడం బీఆర్ఎస్ నైజం అన్నారు.

## సర్కార్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం..

మొదటిపేజీ తరువాయి

గుంజుకోవాలని సీఎం ప్రయత్నిస్తున్నారు. తమ భూములు లాక్కోవద్దని కొడంగల్ రైతులు కోరుతున్నా.. అక్కడి వారి బాధలు వినే తీరిక, ఓపిక సీఎంకు లేదు. ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం రూ.28 కూడా తీసుకురాలేదు. సొంత నియోజకవర్గంలోనే సీఎంపై ప్రజలు తిరగబడుతున్నారు' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తాం..**

'లగచర్లలో దాడి జరిగితే మానుకోటలో ధర్నా ఎందుకని పోలీసులు అంటున్నారు. ఎక్కడ గిరిజన, ఎస్సీ, బీసీ, బడుగు రైతులు ఉంటారో అక్కడ ధర్నా చేస్తాం. ఈ సీఎం అదానీ కోసం పని చేస్తున్నారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఏడాది పూర్తవుతోంది. వాటిని అమలు చేశారా.?. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు. ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. రైతుల పవర్ అంటే అలా ఉంటుంది. రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా. రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొంట్టిండు. ఫించన్ పెంచలేదు. బోనస్ బోగస్ అయ్యింది. ఆడ బిడ్డలకు మహాలక్ష్మి స్కీం వచ్చిందా? మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారు' అని కేటీఆర్ మండిపడ్డారు.



## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని కలిసిన ఫరిద్

ఆమనగల్లు, విశాల భారతి :

తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని సోమవారం ఎన్ఎస్యుఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యండి ఫరిద్ మర్యాదపూర్వకంగా కలిశారు.





# 60 ఫీట్ల రోడ్డు నందు విద్యార్థులకు మెరుగైన భద్రత

- నేరాల నివారణకు పోలీసుల - ప్రజల భాగస్వామ్యం ముఖ్యం
- సీసీ కెమెరాలు సమాజంలో రక్షణగా ఉంటాయి
- సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి
- సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

సూర్యాపేట, విశాలభారతి



విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసిన 30 సిసి టీవీ కెమెరాలను జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, స్థానిక డిఎస్పి రవి, స్థానిక సీఐ రాజశేఖర్, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి సోమవారం ప్రారంభించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదం చేస్తున్నాయని కమ్యూనిటీ పోలీసులు కార్యక్రమం ద్వారా ప్రజలు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి పోలీసులతో భాగస్వామ్యం కావాలని కోరారు. 60 ఫీట్ల రోడ్డు నందు ఏర్పాటు చేసినందుకు ఎక్కువ ప్రయోజనం ఉన్నదని , ఇక్కడ విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నందున విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వేదింపులు జరగకుండా, వేగంగా వెళ్ళే వాహనాలను అరికట్టడంలో, ఆకతాయిలను అరికట్టడంలో ఈ కెమెరాలు ఉపయోగపడతాయి అన్నారు. అలాగే ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు, తగాదాలు, నేరాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు అనుమానితులను, నింధితులను గుర్తించడానికి చాలా ఉపయోగపడితాయని అన్నారు. ఇవి మన కాలనీలకు, గ్రామాలకు, పట్టణాలకు సేఫ్టీ, సెక్యూరిటీగా ఉంటాయని, షీ టీం పోలీస్ సిబ్బంది కూడా ఇక్కడ తనిఖీలు చేస్తూ ఆకతాయిలను అరికడుతున్నారని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి ఉత్సాహంగా ఉండాలని చదువులు, క్రీడలపై దృష్టి పెట్టాలని అన్నారు. యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు ప్రలోభాలకు దూరంగా ఉండాలని, కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈనాటి యువత, ఈనాటి విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్తు అని తెలిపారు. డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని చదువుపై భవిష్యత్తుపై దృష్టి పెట్టి కష్టపడి చదవాలని కోరారు. పోలీసు కళజాత బృందం సభ్యులు పాటలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ ఐ లు కుషలవ్, ఏడుకొండలు, వెంకట్ రెడ్డి, విరాళాలు అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

- టీఎస్ జేఏ మొదటి మహాసభలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి

సూర్యాపేట, విశాలభారతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో అన్ని యూనియన్ లను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన అసోసియేషన్ మొదటి మహాసభలో పాల్గొని మాట్లాడారు.అన్ని జిల్లాలలో ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలన్నారు.వర్కింగ్ లో ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఎటువంటి ఆంక్షలు లేకుండా అక్రిడేషన్లు హెల్త్ కార్డులు పోలీస్ భరోసా కార్డులు ఇవ్వాలన్నారు.ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఇంటి స్థలాలు లేదా పక్క ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలన్నారు.ఇంకా జర్నలిస్టులకు ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటన్నింటినీ పరిష్కరించాలని యాదగిరి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగంపల్లి నాగబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉద్దీన్,రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము,రాష్ట్ర ప్రచార కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్,రాష్ట్ర సహాయ కార్యదర్శులు చిలుకల చిరంజీవి, రామకృష్ణారెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి సైదయ్య అదేవిధంగా జిల్లాల నియోజకవర్గాల మండలాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి నుంచి పింఛన్ల పెంపు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కార్.. కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఏడాది పూర్తవుతున్న సందర్భంగా పలు కీలక హామీలను అమలు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే.. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకం, రైతు రుణమాఫీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల మేర ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిధి పెంపు లాంటి కీలక పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. రాష్ట్ర ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రైతు భరోసాతో పాటు ఆసరా పింఛను పథకాలపై కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

అయితే.. గత ప్రభుత్వంలో వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు రూ.2 వేలు, దివ్యాంగులకు రూ.4 వేల చొప్పున పెన్షన్ అందిచగా.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. 2 వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4 వేలకు, రూ.4 వేలుగా ఉన్న దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నప్పటికీ.. ఇంకా పింఛన్ల పెంపు లేకపోవడంతో ప్రజల్లో కొంత అసంతృప్తి నెలకొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కూడా ప్రజలు ఇదే విషయంపై అసంతృప్తి వెల్లగక్కుతున్నట్టు సర్కార్ దృష్టికి వచ్చింది.

మరోవైపు.. త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు కూడా ఉండటంతో.. ప్రజల్లోని అసంతృప్తి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రభావం చూపే అవకాశం కూడా ఉండటంతో.. ఆసరా పింఛను పథకం అమలుపై కీలక నిర్ణయం తీసుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. స్థానిక సంస్థ ఎన్నికలలోపే ఈ పెన్షన్ పెంపు పథకాన్ని అమలు చేసి.. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తీసేయాలని ప్రభుత్వం భావిస్తోంది.



## 3 కోట్ల 46 లక్షల నిధులతో ముమ్మరంగా బ్రిడ్జి నిర్మాణం పనులు

మునుగోడు విశాల భారతి

మండలంలోని సోమవారం దుబ్బకాల్వ కొరటికల్ కృషితో దుబ్బ కాల్వ, కొరటికల్ పి ఎం జి ఎస్ వై బ్రిడ్జి 346.00 లక్షల నిధులతో పనులు ప్రారంభం అయ్యాయి. దశబ్ద కాలంగా ఎదురుచూస్తున్న ప్రజలకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రజా ప్రభుత్వంలో మోక్షం లభించిందని రెండు గ్రామాల ప్రజలు హర్షవ్యక్తం చేసి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప, గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి చిలక రాజు నరసింహ అరగంటి పాపయ్య, దండు నరసింహ, బొడ్డుపల్లి, వెంకట్ యాదయ్య, కోరెళ్ళ యాదగిరి, పాలజి సైదులు, భీమనపల్లి చందు, బొడ్డుపెల్లి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలకు షోకాజ్ నోటీస్

ఆమనగల్లు, విశాల భారతి:



ఆమనగల్లు పట్టణంలో మండల విద్యాధికారి పాండు పలు పాఠశాలలో సాధారణ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా ఆమనగల్లు పట్టణంలోని రిషి టాలెంట్ స్కూల్ ని సందర్శించారు. గతంలో నవంబర్ 11 న సందర్శించి నప్పుడే అక్కడ విద్యార్థులకు సంబంధించిన మూత్ర శాలలు దుర్గంధంతో నిండి ఉండడం కనీసం తలుపులు కూడా లేకుండా ఉండడం చూసి దాన్ని సరి చేయాలని సూచించారు. విద్యాసంస్థ నిర్వాహకులు స్పందించక దాన్ని అలాగే వదిలేశారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలో నిర్వహించిన తనిఖీల్లో వాటి పరిస్థితి ఎలా ఉంది అని చూడగా అలానే దుర్గంధ స్థితిలో విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్న విషయాన్ని ఆయన గమనించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు అన్ని వసతులు కల్పించారని సదరు విద్యాసంస్థ నిర్వాహకులను మండల విద్యాధికారి పాండు ఆదేశించారు.అదే విధంగా రిషి టాలెంట్ పాఠశాల యాజమాన్యం ఆ విద్యార్థులని వారు అనుమతి పొందిన భవనంలో కాకుండా నిబంధనలకు విరుద్ధంగా ప్రైమరీ పాఠశాలను నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. అదే విధంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టల్ ను సైతం నిర్వహిస్తున్నట్లు తనిఖీలలో స్పష్టమయింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను వసతి గృహలను నిర్వహిస్తున్నందుకు వివరణ ఇవ్వాలి అని షోకాజ్ నోటీస్ ని జారీ చేశారు.



## ఘనంగా ప్రమోద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

మునుగోడు విశాల భారతి

మండల కేంద్రంలోని సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయం లో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
26.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## ఎమ్మెల్యేను సన్మానించిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం



**ఆమనగల్లు, విశాలభారతి :**
ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ నియామకానికి సంపూర్ణ సహకారం అందించిన ఆయనను ఘనంగాసన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ యాట గీత నరసింహ, వైస్ ఛైర్మన్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం

- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి, విశాల భారతి**
కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండటమే ఐక్యత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని, దానికోసం ఏం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్విరామంగా విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఐక్యత ఫౌండేషన్, చెన్నైకు చెందిన శంకర నేత్రాలయ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సోమవారం ఆమనగలు ఎక్సైజ్ సిఐ బధ్యానాథ్ చౌహాన్ శిబిరాన్ని సందర్శించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు బాసటగా నిలుస్తూ.. నిస్వార్థంగా సేవలు చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు. నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఇంత అత్యాధునిక టెక్నాలజీ తో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను కూడా అందించడం చాల గొప్ప విషయమని, ఫౌండేషన్ సేవలు ఇంకా గొప్పగా కొనసాగాలని అభిప్రాయపడ్డారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మూడు రోజులుగా కంటి శుక్లాల ఆపరేషన్లు కొనసాగుతున్నాయని, ఇప్పటి వరకు 162 మంది పేషంట్లు కంటి శుక్లాల ఆపరేషన్ సెలెక్ట్ చేయగా 86 మంది పేషంట్లకు విజయవంతంగా సర్జరీ పూర్తిచేయడం జరిగిందని చెప్పారు. ఇంకా మిగితా పేషంట్లుకు 27 తారీఖు బుధవారం వరకు విడతలవారిగా ఆపరేషన్లు ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ ఉచిత కంటి శిబిరంలో సోమవారం వరకు సుమారు 5వేల మందికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారని, వీరిలో 4300 మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా దాదాపు 3వేల మందికి పైగా పేషంట్లు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, కొండల్ యాదవ్, రమేష్ నాయక్,మల్లయ్య, శేఖర్, యాదయ్య, శ్రీపతి, శ్రీను, మహేష్, కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాయామ ఉపాధ్యాయురాలిని సన్మానించిన హన్మండ్ల భాస్కర్

**సైదాపూర్, విశాల భారతి**
మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో సోమవారం వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఠాగూర్ శాంత కుమార్ సింగ్ తో కలిసి వ్యాయామ ఉపాధ్యాయురాలు గిరుమల్ల నిర్మలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆటలను నేర్పించడం ద్వారా ఆరోగ్యంగా విద్యార్థులు ఉంటారని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో పాల్గొనాలని తద్వారా తమ ఆరోగ్య స్థితిగతులు మెరుగుపడతాయని అన్నారు. ఆటల ద్వారా శారీరక దృఢత్వం పాటు మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఠాగూర్, శాంత కుమార్ సింగ్, ఉపాధ్యాయులు బైరి సుధాకర్, చిరంజీవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడిలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం

- హాజరుకానున్న జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ కుమార్

**చిగురుమామిడి, విశాల భారతి**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఈనెల 26న మంగళవారం ఉదయం 10గంటలకు జరిగే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) మండల సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య కోరారు. సోమవారం మల్లయ్య చిగురుమామిడి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ కుమార్,ఎంపిఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంతలు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు మల్లయ్య పేర్కొన్నారు.జరగబోయే సమావేశంలో మండల,గ్రామ కమిటీలను ఎన్నుకొనున్నట్లు మల్లయ్య వివరించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లెల్ల రమేష్, నాయకులు జిల్లెల్ల నాంపెల్లి,జిల్లెల సదయ్య,ఎనగందుల రాజు, కోరేపు ఆంజనేయులు,బెజ్జంకి కిష్టయ్య,బెజ్జంకి సంపత్, కాత తిరుపతి,సంపత్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

- చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

**చిగురుమామిడి, విశాల భారతి**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జెరిపోతుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జెరిపోతుల శ్రీనివాస్,సభ్యులచే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.అనంతరం పలువురు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యతోపాటు,ఆటలల్లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకే శారీరక,మానసిక పటుత్వం ఎక్కువని నచ్చిన ఆటలల్లో రాణించి మన పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కొత్త కైలాసం,కొత్త తిరుపతి,జనవేని అనిల్,సయ్యద్ షరీఫ్, కానవేని శివకుమార్,కోల జీవన్,జెరిపోతుల ప్రవీణ్,చీమూర్తి మల్లయ్య,రావుల రవీందర్,పత్తెం తిరుపతి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చీమూర్తి విజయలక్ష్మి,పాఠశాల మాజీ చైర్ పర్సన్ సుదగోని, అనిత, ఇరుపాఠశాలల ప్రాధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం

**బాల్కొండ,విశాలభారతి**
ఆర్మూర్ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గున్నాల వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన బాల్కొండ మండల కేంద్రంలోని కన్వెన్షన్ హాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సమావేశంలో గత మూడు సంవత్సరాల నుండి జరిగిన వివిధ సేవ కార్యక్రమాలు,రక్తదాన శిబిరాల గురించి చర్చించారు.ఇక ముందు కూడా రెడ్ క్రాస్ ద్వారా అన్ని మండలాల్లో సేవ,రక్త దాన శిబిరాలు చేపట్టాల్సింది గా జిల్లా చైర్మన్ కోరారు. అదే విధంగా ఇప్పటి వరకు చేర్పించిన మెంబర్ షిప్ గురించి జిల్లా ట్రెజరర్ కరిపే రవీందర్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ అరుణ్ బాబు, ఆర్మూర్ డివిజన్ రెడ్ క్రాస్ సొసైటీ మండల అధ్యక్షలు, ఉపాధ్యక్షులు,డివిజన్ కమిటి సభ్యులు, జిల్లా మేనేజింగ్ కమిటీ మండల చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.



## జి అరేనా హోటల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట, విశాల భారతి**
జి అరేనా హోటల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి ఆదేశించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి స్టేజీ సమీపంలో జాతీయ రహదారి వెంట తెలంగాణ టూరిజం ప్లాజా ఆధ్వర్యంలో నిర్మాణం చెపుడుతున్న జి అరేనా హోటల్ నిర్మాణ పనులు సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ టూరిజం ప్లాజా నుండి హోటల్ అద్దెకు తీసుకున్న సతీష్ ను సాధ్యమైనంత త్వరగా హోటల్ నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని చెప్పారు. హోటల్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం తరుపున తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కాగా హోటల్ నిర్వహకుడు సతీష్ జనవరి 4 వరకు హోటల్ నిర్మాణం పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకవస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్లు షపిఉల్లా, వెలుగు వెంకన్న, వల్దాసు దేవేందర్, నాయకులు తండు శ్రీనివాస్, పారూక్, ధర్మా, కరుణాకర్ రెడ్డి, పాల్గొన్నారు.



## ఎక్వాయిపల్లి ముద్విన్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని వినతి

**ఆమనగల్లు, విశాలభారతి :**
కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి నుంచి ముద్విన్ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డికి బీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం కర్కల్ప హాడ్ నుండి చారగొండ వరకు బీటీ రోడ్డు మంజూరు చేయగా ఎక్వాయిపల్లి నుంచి ముద్విన్ వరకు రోడ్డు నిర్మాణం చేపట్ట లేదని చెప్పారు. దీంతో రోడ్డు గుంతలుగా మారి అధ్వానంగా తయారై ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.



## మార్కెట్ కమిటీ చైర్మన్ కి యువజన కాంగ్రెస్ నాయకుల సన్మానం

- యువత రాజకీయాల్లోకి రావాలన్నా తిరుపతిరెడ్డి

**చిగురుమామిడి, విశాల భారతి**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి యాదగిరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసేన ప్రతి కార్యకర్తకు నాయకునికి తగిన గుర్తింపు ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని తెలిపారు. దశబ్దాల కాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన తిరుపతి రెడ్డిని గుర్తించి పార్టీ అధిష్టానం మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి చెయలని రైతన్నల సంక్షేమము కోసం నిరంతరం కృషి చేయాలని రెడ్డి యాదగిరి వెల్లడించారు. కంది తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని యువతకు తిరుపతి రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతల మైపాల్ రెడ్డి,వరుకోలు సంతోష్ కుమార్, యువజన హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి,మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బోయిని వేణుగోపాల్,మండల నాయకులు జిల్లాల రమేష్,గొట్టే రఘు బాబు,వడియాల సంతోష్ రెడ్డి,కొండాపుర్ గ్రామ శాఖ అధ్యక్షుడు వడియాల సుధాకర్ రెడ్డి,గ్రామ యూత్ నాయకులు శ్రీనివాస్, బోయిని సంపత్,తదితరులు పాల్గొన్నారు.



## నిస్వార్థంగా సేవలు చేస్తున్న సుంకిరెడ్డి సేవలు అభినందనీయం

- సిఐ బద్యనాథ్ చౌహాన్

**ఆమనగల్లు, విశాల భారతి :**
గ్రామీణ పేదలకు ఉచిత కంటి వైద్య, ఆపరేషన్ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సిఐ బద్యనాథ్ చౌహాన్ చెప్పారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లులో ఏడవ రోజు నిర్వహించిన కంటి శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. కంటి ఇబ్బందులు ఉన్న ప్రతి ఒక్కరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేదలకు బాసటగా నిలుస్తూ, నిస్వార్థంగా సేవలు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు అభినందనీయమన్నారు. నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఇంత అత్యాధునిక టెక్నాలజీతో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను కూడా అందించడం చాల గొప్ప విషయమని, ఫౌండేషన్ సేవలు ఇంకా గొప్పగా కొనసాగాలని కొనియాడారు. ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మూడు రోజులుగా కంటి శుక్లాల ఆపరేషన్లు కొనసాగుతున్నాయని ఇప్పటి వరకు 162 మంది పేషంట్లు కంటి శుక్లాల ఆపరేషన్ గుర్తించగా, 86 మంది పేషంట్లకు విజయవంతంగా సర్జరీ పూర్తిచేయడం జరిగిందన్నారు. మిగితా పేషంట్లుకు 27 తారీఖు బుధవారం వరకు విడతలవారిగా ఆపరేషన్లు ప్రక్రియ కొనసాగుతుందని ఈ ఉచిత కంటి శిబిరంలో సుమారు 5000 మందికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చికిత్స చేయించుకున్నారని, వీరిలో 4300 మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా.. దాదాపు 3000 మందికి పైగా పేషంట్లు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,కొండల్ యాదవ్, రమేష్ నాయక్,మల్లయ్య,శేఖర్,యాదయ్య, శ్రీపతి, శ్రీను,మహేష్,కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
26.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
5
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



# చివరి గింజ వరకు వరి ధాన్యం కొనుగోలు

**ఆమనగల్లు, విశాలభారతి :**

వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతన్నలకు మద్దతు ధర ఇచ్చేందుకే సింగల్ విండోల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఆమనగల్లు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలోని ముద్విన్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తాలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తూకం వేసిన మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని కోరారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర రూ, 2330, కాగా రెండో రకానికి రూ. 2300లుగా ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. సన్న రకం వరి దాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా రూ. 500 బోనస్ ఇవ్వనుందని ఇప్పటికీ రైతుల ఖాతాలో బోనస్ జమ అవుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని సూచించారు. డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగల్ విండోల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తక్షణం మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులను మోసగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వెంకటేష్ గుప్తా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీల తొలిగింపు

**బాల్కొండ,విశాలభారతి**



భీమ్‌గల్ మున్సిపల్ లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది సోమవారం తొలిగించారు. డివైడర్ మధ్యలో విద్యుత్ స్తంబాలకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వల్ల ప్రమాదాలు వాటిల్లుతున్నాయని పట్టణ ప్రజల ఫిర్యాదు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. భవిష్యత్తులో ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి అని చెప్పారు. ఎవరైనా మున్సిపల్ నిబంధనలు అతిక్రమిస్తే జారిమన విధించి,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమీషనర్ హెచ్చరించారు.

# ఆర్థ్రోఫడాలజిస్ట్ సైంటిస్ట్ అవార్డు ప్రొఫెసర్ మాధవి

- **ఆంత్ర పొడాలజీలో విశిష్ట సేవలకు గుర్తింపుగా అవార్డు అందజేత.**
- **అటు అకాడమీషన్ ,మెంటర్ గా విద్యార్థులకు విశిష్ట సేవలు**
- **అమృత్సర్లో అందజేసిన సోమ ప్రతినిధులు.**
- **విద్యార్థులు పరిశోధన పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.**
- **గొప్ప సైంటిస్టులుగా ఎదగాలి**
- **ఓయూ జంతు శాస్త్ర విభాగాధిపతి ప్రొ. మాధవి**

**సికింద్రాబాద్ ,విశాలభారతి:**




ఉస్మానియా యూనివర్సిటీ జంతు శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ మాధవి పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్ లో నిర్వహించిన సొసైటీ ఆఫ్ మెడికల్ ఆంథ్రోపుడాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన 17వ, ఇంటర్నేషనల్ మెడికల్ ఆంత్రపుడాలజీ కాన్ఫరెన్స్ లో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమెకు ఈ సందర్భంగా " ఆర్థోపోడాలజీ సైంటిస్ట్ " అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. సమాజంలో రోజురోజుకు దోమల ద్వారా వివిధ రోగాలు పెరుగుతున్నాయని చెప్పారు.దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని లార్వాదశలోని వాటిని గుర్తించి నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రకాల జంతువుల నుంచి వివిధ రకాల వైరస్లు వ్యాప్తి చెంది మానవ మనుగడ కష్టతరం చేస్తున్నాయన్నారు. జికా వైరస్ ద్వారా వచ్చే వ్యాధులు వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రొ. మాధవి తన ప్రత్యేక లెక్చర్ లో ప్రసంగించారు. ఈ సందర్భంగా దేశంలో మెడికల్ ఆంథ్రోపడాలజీ లో అటు అకాడమీషియన్ గాను ఇటు మెంటల్ గాను విద్యార్థులకు. పరిశోధన లో విశిష్ట సేవలు అందజేస్తున్నందుకు ప్రొ. మాధవిని డిస్టింగ్ విష్డ సైంటిస్ట్ అవార్డును అందజేశారు.ఓయూ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ ,

సర్ రోనాల్డ్ రోస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గా, ప్రొ. మాధవి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు.

అడ్మినిస్ట్రేషన్ రంగంలోనూ మరియు నిరంతరం రీసెర్చ్ లో క్రియాశీలక పాత్ర నిర్వహిస్తు విద్యార్థులను గొప్ప మేధో సంపత్తులుగా తయారు చేస్తున్నారు.ఆమె ఇప్పటి వరకు 79 అంతర్జాతీయ రీసెర్చ్ పబ్లికేషన్లు ప్రచురించారు.

19 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ లు,నేషనల్ కాన్ఫరెన్స్ లు నిర్వహించారు.

89 ఇన్వైటెడ్ టాక్ లెక్చర్స్ గెస్ట్ లెక్చర్ లను ఇచ్చారు. ఇప్పటివరకు వెక్టార్ బోర్న్ డిసీస్ దోమల వల్ల వ్యాప్తి చెందే వ్యాధులు నివారణ చర్యలు ఆర్థోఫడాలజీ కి సంబంధించిన వివిధ అంశాలపై 13 పుస్తకాలను ప్రచురించారు. ఇప్పటివరకు ప్రొఫెసర్ మాధవి గైడ్ షిప్ (పర్యవేక్షణ ), లో 11 మంది విద్యార్థులు పీహెచ్డీ అవార్డు పొందారు. 4 గురు విద్యార్థులు గా పరిశోధన చేస్తున్నారు. సింగపూర్ మలేషియా, నేపాల్ , దేశాలకు వెళ్లి ఆర్థోఫడాలజీ పై వివిధ యూనివర్సిటీల లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. బెస్ట్ ఓరల్ ప్రజెంటేషన్ అవార్డు సైతం సింగపూర్లో అందుకున్నారు. తెలంగాణ యూనివర్సిటీ , పాలమూరు విశ్వవిద్యాలయం, శాతవాహన విశ్వవిద్యాలయానికి బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్పర్సన్ గా విధులు నిర్వహిస్తున్నారు. రాయలసీమ యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ లకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. పిహెచ్డి అర్జుడికేటర్ మహారాష్ట్ర లోని సంత్ బాబా అమరావతి యూనివర్సిటీ , కాకతీయ యూనివర్సిటీ, గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ, మహారాష్ట్రలోని నాందేడ్ యూనివర్సిటీ , కర్ణాటక లోని గుల్బర్గా యూనివర్సిటీ , కేరళ రాష్ట్రంలోని కాలికట్ యూనివర్సిటీ లాలో పిహెచ్డి ఎడ్యుకేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.ఓయూ గ్రాడ్యుయేట్ అసోసియేషన్ లైఫ్ మెంబర్ గా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలో గా , ఏపీ అకాడమీ ఆఫ్ అసోసియేట్ ఫెలోగా, అకాడమీ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ బయాలజీ ఫెలో గా విశిష్ట సేవలను అందిస్తున్నారు. యూనివర్సిటీలో నిర్వహించినడెవలప్మెంట్ అకాడమిక్ అడ్మినిస్ట్రేటర్ కార్యక్రమానికి ప్రొఫెసర్ మాధవి ఎన్నికయ్యారు.ఫిజికల్ ఫిట్నెస్ ఇన్ ఫిజియాలజీ అనే రంగంలో 2022 సం, లో అవార్డు సైతం అందుకున్నారు.అవార్డ్ స్వీకరించిన సందర్భంగా పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# గోల్డ్ మెడల్ సాధించిన నియో లిటిల్ పవర్ విద్యార్థులు

**ఆర్మూర్, విశాల భారతి**

శనివారం నాగారంలోని రాజారాం స్టేడియంలో జరిగిన 50 మీటర్ల పరుగు పందెంలో అండర్ 18 బాలుర విభాగంలో నందిపేట్ మండల కేంద్రంలోని నియో లిటిల్ పవర్ పాఠశాలకు చెందిన చరణ్ తేజ్ ఒకటో స్థానంలో నిలిచి గోల్డ్ మెడలు సాధించారు. జావిలిన్ త్రోలో హరిషిత ఒకటో స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. రెండవ స్థానంలో లక్ష్మారెడ్డి, 100 మీటర్ పరువు పందెంలో హర్షినికి సిల్వర్ మెడల్, షార్ట్ పుట్ బాలుర విభాగంలో సుదంస్ ఒకటో స్థానం నుంచి గోల్డ్ మెడలు సాధించారు. మెడల్ సాధించిన విద్యార్థులు మంచిర్యాల జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపిక కావడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ గోజురి అరుణ్ కుమార్, ప్రిన్సిపాల్ రవి కిరణ్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు వికాస్, నవీన్ లను మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు.




# స్కేటింగ్ లో ప్రతిభ కనబరిచిన అంబిటస్ పాఠశాల విద్యార్థులు

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డులో గల అంబిటస్ ద స్కూల్ కు చెందిన విద్యార్థులు ఏ ఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ హైదరాబాద్ వారు నిర్వహించిన రెండవ స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో విశేష ప్రతిభను కనబరిచిన అంబిటస్ ద స్కూల్ విద్యార్థులు. పాఠశాల నుండి 24 మంది పాల్గొనగా వారిలో 12 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. స్కేటింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏ ఎస్ ఆర్ ఇంటర్ స్కూల్ ఛాంపియన్షిప్ వారు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు.అనంతరం అంబిటస్ విద్యా సంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. 2024 25 విద్యా సంవత్సరంలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులు స్కేటింగ్ ఛాంపియన్షిప్ లో తొలిసారిగా తమ విశేష ప్రతిభను కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్కేటింగ్ కోచ్ సిహెచ్ సైదులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల స్థాయి టెడ్ ఎడ్ టాక్ పోటీలు


**సైదాపూర్, విశాల భారతి**




మండల కేంద్రంలోని వెనుక పల్లి ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి ఆంగ్లంపై టెడ్ ఎడ్ టాక్ పోటీలు నిర్వహించారు. మండలంలోని వెన్నంపల్లి నుండి ఇద్దరు విద్యార్థులు ఆకునూరు ఉన్నత పాఠశాల నుంచి ఒక్కరు ఆకునూరు కేజీబీవీ స్కూల్ నుండి ఒకరు సోమారం మోడల్ స్కూల్ నుండి ఒకరు మొత్తం ఐదుగురు విద్యార్థులు టెడ్ ఎడ్ టాక్ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ శ్రీనివాసరెడ్డి టెడ్ ఎడ్ టాక్ క్యూరేటర్ కర్ణం హనుమంతరావు లు మాట్లాడుతూ ఈనెల 9న మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల కు పోటీలు నిర్వహించగా ఐదుగురు విద్యార్థులను ఎన్నిక చేసామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆంగ్లంలో మాట్లాడేందుకు ఆంగ్లంపై పట్టు సాధించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి పారమిత స్కూల్ తో ఒప్పందం కుదుర్చుకొని ఈ కార్యక్రమాన్ని సోమవారం అన్ని మండల కేంద్రాలలో నిర్వహించారని అన్నారు. ఈనెల 29న జిల్లాస్థాయి ఎంపిక లిస్టును వెలువరుస్తామని అన్నారు. జిల్లా నుండి 40 మందిని ఎన్నిక చేసి రెండు రోజులపాటు పారమిత స్కూల్లో శిక్షణ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి టెడ్ ఎడ్ టాక్ క్యూ రేటర్ హనుమంతరావు ఇఒచ్చార్జి ప్రధానోపాధ్యాయులు రఘురాములు ఆంగ్ల ఉపాధ్యాయులు వేముగంటి ప్రవీణ్ కుమార్ హన్మండ్ల భాస్కర్ రాజేశం జి సరిత డి సరిత తాటిపల్లి రజిని తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెంకటాపూర్ నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**కల్వకుర్తి, విశాల భారతి**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన వారోత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం కల్వకుర్తి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయిత విజయకుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు కల్వకుర్తి మండలం వెంకటాపూర్ నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన.. అనంతరం 11:45 గంటలకు మార్చాల గ్రామంలో అంగన్వాడీ నూతన భవనానికి శంకుస్థాపన కార్యక్రమాలు ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమాలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.



# జాన్ పహాడ్ దర్గా లో షూటింగ్ సందడి

**పాలకీడు, విశాలభారతి:**


పుష్ప ఆడియో వీడియో యూట్యూబ్ ఛానల్ సంయుక్త నిర్మాణంలో మిర్యాలగూడ వాసి రమేష్ చౌహాన్ హీరోగా నటిస్తున్న ప్రైవేట్ ఫోక్ సాంగ్ ను వాడపల్లి,జాన్ పహాడ్ దర్గా పరిసర ప్రాంతాల్లో సోమవారం షూటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో రమేష్ చౌహాన్ మాట్లాడుతూ ఈ పాట తెలుగులో చేస్తున్నామని మన వాడపల్లి,జాన్ పహాడ్ దర్గా పరిసర ప్రాంతాలు ఎంతో ఆహ్లాదకరంగా మంచి లొకేషన్లు ఉన్నాయని, సినిమాల కోసం వీడియో సాంగ్ కొరకు వేరే ప్రదేశాలకు వెళ్లకుండా ఇక్కడే మంచి లొకేషన్ లో ఉన్నాయని అన్నారు. ఇక్కడ షూటింగ్ జరుపుకోవడం సంతోషకరమని ఇక్కడ ప్రజలు షూటింగ్ కు సహకరించారని, నేను పుట్టిన మిర్యాలగూడ ఉమ్మడి నల్గొండ జిల్లాలో షూటింగ్ చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో నటి మహాలక్ష్మి, డైరెక్టర్ ఆకాష్ భాను,నటులు మధు చౌహాన్, సుబ్బు గౌడ్, రాజీవ్,బాలు,సందీప్ కెమెరామెన్ నాని తదితరులు పాల్గొన్నారు.




# ఓల్డ్ సిటీ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో మహిళకు జీవనాధారం

**కల్వకుర్తి విశాల భారతి**

హైదరాబాద్ ఓల్డ్ సిటీ భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన మహిళకు జీవనాధారం కల్పించారు. కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన భాగ్యమ్మ గత కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. విషయం తెలుసుకున్న హైదరాబాద్ ఓల్డ్ సిటీ భగత్ సింగ్ యూత్ వారు 15 వేల రూపాయలతో ఇందిరానగర్ కాలనీ కమాన్ దగ్గర భాగ్యమ్మకు పూలబండి ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ ఆంజనేయులు ప్రారంభించారు. కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ సభ్యులు గన్నోజు బాబిదేవ్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ ప్రముఖ్ గిరిధర్ రెడ్డి, సీనియర్ గురు స్వాములు బృంగి శ్రీను, కార్యవాహ అరవింద్, నాయకులు సదానంద గౌడ్, దుర్గాప్రసాద్, బోడ నరసింహ, బృంగి వివేకానంద, హరి ప్రసాద్, చారి, వేణు, కిషోర్, మహేష్, శంకర్, వివిధ హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతపై అవగాహన కల్పించిన మెడికల్ ఆఫీసర్

- **డా. అజయ్ పవార్**

**బాల్కొండ, విశాల భారతి**

భీమ్‌గల్ పట్టణంలోని ప్రభుత్వ హాస్టలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భీమ్‌గల్ మెడికల్ ఆఫీసర్ డా.అజయ్ పవార్ పరిశీలించారు. పట్టణంలోని బాలుర, బాలిక హాస్టల్లు,అలాగే కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్ లోని వంట గదులను, బాత్రూమ్లను ,పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపైన హాస్టల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం,
26.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి**

మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువులో మత్స్య శాఖ ఆధ్వర్యంలో లక్ష యాభై వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో పాటు, మార్కెటింగ్ సౌకర్యం అందిస్తోందని తెలిపారు. ఈ సదవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరు మత్స్య సహకార సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చేప పిల్లలతో మత్స్య సంపద అభివృద్ధి చెందడంతో పాటు మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ,కొల్లూరి చంద్రకళ గోపాల్,కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, నర్సింగ్ రావు ఫిషరీస్ సంగారెడ్డి ఏడి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొల్లూరి యాదగిరి, సీనియర్ నాయకులు, గజ్జల కృష్ణ,మనే రవీందర్,యెర్రోల సీతయ్య, రత్నాల యాదయ్య,రత్నాల దశరథ్, గజ్జల వీరయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె దగ్ధం

**ఆర్మూర్, విశాల భారతి.**

డొంకేశ్వర్ మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన మాడవేడి గంగారం కు చెందిన గుడిసె ఆదివారం సాయంత్రం దగ్ధమైంది. ఇంట్లో దేవుని చిత్రపటాల ముందు వెలిగించిన దీపం ఇతర వస్తువులకు అంటుకోవడంతో గుడిసె పూర్తిగా కాలిపోయినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశే రం భోజ రెడ్డి తెలిపారు. గుడిసెలో ఉన్న కండ్రిలు, బియ్యం బస్తాలు, బట్టలు ఇతర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. దాదాపు లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం జరిగింది.



# ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం మానుకోవాలి

- మాధవరం కృష్ణారావు బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం
- నిబంధనల ప్రకారమే చెక్కులు పంపిణీ చేస్తారు
- ఎమ్మార్వో కార్యాలయం వద్ద చెక్కులు ఇచ్చిన సంగతి మరిచిపోయారా
- ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులు ఆపితే మీరు గతంలో ఎలా ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వం పై మీకు ఆక్రోషం ఎందుకు
- సీఎం రేవంత్ రెడ్డి పై విమర్శలు మానుకోవాలి
- కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి విశాల భారతి:**



మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై అవాస్తవపు ఆరోపణలు మానుకోవాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వచ్చినప్పటికీ కాంగ్రెస్ నేతల ప్రోద్బలంతో చెక్కులు ఇవ్వడం లేదని విమర్శిస్తూ మాట్లాడిన మాటలకు శేరి సతీష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ తన మీద కోపంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆపకండి కూకట్ పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు నిలిపివేశారని ఆరోపించారు. మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు కానీ ఇవ్వడం లేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేయలేదా అని ప్రశ్నించారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మీరు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటుంటే మిమ్మల్ని ఎవరు అడ్డుకున్నారు? ఏ విధంగానైనా మిమ్మల్ని ప్రోటోకాల్ విషయంలో ఇబ్బందులకు గురి చేశారు? అనవసరమైన ఎమోషనల్ మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం అస్థిరపరిచే విధంగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ప్రజల కోసం రాజకీయ పార్టీగా ప్రజాప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది కానీ అబద్ధాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి విప్ మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్ లపై విమర్శలు చేస్తే సహించ ప్రసక్తే లేదన్నారు. రేపు ఉదయం 11 గంటల వరకు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఏంఆర్వో ఆఫీసు దగ్గర ధర్నా చేస్తా అని స్పష్టం చేశారు. ఏనాడైనా తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో ధర్నా చేశావా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. 72 వేల మెజార్టీతో గెలిచానని జబ్బలు చరుచుకోవడం కాదు, మరి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ 72,000 ఓట్లు ఎక్కడికి పోయాయయో చెప్పగలవా అని ప్రశ్నించారు. ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారు. ఎవరు ఏమిటో అనేది భవిష్యత్తులో తెలుస్తుందని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు..kphb కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నియోజకవర్గం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, నజీర్ బాయ్, అక్బర్, పిడికిలి గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడుతదితరులు పాల్గొన్నారు..



# మరిపెడలో కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

**డోర్నకల్,విశాలభారతి:**

లగచర్ల ఘటనపై మహబూబాబాద్ లో టిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన మహా ధర్నా సమావేశానికి ముఖ్యఅతిథిగా వెళ్తున్న క్రమంలో మరిపెడ మండలం కార్గిల్ సెంటర్ వద్ద తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, కేసముద్రం మార్కెట్ మాజీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలోముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బయ్య ఉపేందర్ ,ఉప్పల సతీష్ ,వార్డ్ కౌన్సిలర్ ఎడేల్లి పరశురాములు, భయ్యా భిక్షం, సురేష్ ,అశోక్ రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**నేరేడుచర్ల, విశాలభారతి:**

నవంబర్ 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో వామపక్ష రైతు సంఘాలు, పట్టణ మరియు గ్రామీణ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నదని అందుకని ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు యావత్ ప్రజానీకం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని, అన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని,రుణమాఫీ చట్టం చేయాలని అన్నారు. అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్నప్పటికీ, ప్రభుత్వాల చెవికి ఎక్కడం లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పోరేటైజేషన్ చేయడానికి తీసుకున్న డిజిటల్ వ్యవసాయ మిషను జాతీయ సహకార విధానములో భాగంగా ఐసిఏఆర్ కార్పొరేట్ కంపెనీలతో జరిగిన వ్యవసాయ పరిశోధనల ఒప్పందాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సద్దల నాగరాజు వీరస్వామిఉన్నారు.



# పేదలకు నగదు పంపిణీ

**చౌటుప్పల్, విశాలభారతి:**

మున్సిపాలిటీ పరిధిలోనీ బంగారిగడ్డలో అనారోగ్యంతో బాధ పడుతున్న మొహమ్మద్ హాజీ కి మరియు మొహమ్మద్ యూసుఫ్ కూతురు పెళ్లికి ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ తరపు నుండి 11,000 రూపాయలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆల్ నూర్ బైతుల్ మాల్ అధ్యక్షులు సయ్యద్ వహీద్ మాట్లాడుతూ ఆల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ నిరుపేదల సంక్షేమం కోసం గత 20 సంవత్సరాలుగా కృషి చేస్తున్నది అని తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఎవరైనా జకాత్,ఫిత్రా ఇవ్వాలనుకుంటే మా సంస్థకు ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హాఫిజ్ ఖమ్రుద్దీన్,ఎండీ జాఫర్, సయ్యద్ ఇబ్రహీం,మీర్ షాహద్ అలీ,ఎండీ యూసుఫ్,అతహర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేశారు.. పనులు మరిచారు

**నరసింహులపేట, విశాలభారతి:**



మండలంలోని గొప్పతండ గ్రామపంచాయతీ ప్రజలు సుమారు 30 సంవత్సరాలు నుండి వారి వ్యవసాయ వృత్తిలో దిన చర్యలో భాగంగా వ్యవసాయ పనులకు వెళ్లాలంటే ఈ ఎస్సారెస్పీ కెనాల్ దాటి వెళ్ళవలసి వస్తుందిబి కాలవలో నీరు వచ్చినప్పుడు ఈ కెనాలు దాటడానికి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతూ ఉంటారు ఈ నీటి ప్రవాహంలో స్థానిక మహిళలు కూడా కొట్టుకుపోవడం జరిగింది. ఐదు పశువుల కూడా మరణించాయి. ఈ సమస్యపై స్పందించి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సారెస్పీ కెనాల్ పై డి బీఎం 60 బ్రిడ్జి నిర్మాణ కోసం సి డి ఎఫ్202324 నిధులనుండి సుమారుకోటి రూపాయలతో అంచనాతో గత బిఆర్ఎస్ మాజీ డోర్నకల్ శాసనసభ్యులు రెడ్యానాయక్, 1102024 నాడు తమ రాజకీయ స్వలాభం కోసం శంకుస్థాపన చేశారు. పని ప్రారంభోత్సవాన్ని మరిచిపోయారు. ఇకనైనా ప్రస్తుత ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ తన సమస్యలను గుర్తించి వ్యవసాయదారుల సమస్యలకు పరిష్కారం చూపాలని గోపతండ గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.



# దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

- దళారుల ప్రలోభాలకు లొంగిన అధికారులు
- అధికారం నిర్లక్ష్యమే రైతులకు శాపంగా మారింది

**అనంతగిరి, విశాలభారతి:**

మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆ గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆర్డిఓ సూర్యనారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు.వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేయకపోవటానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. గ్రామంలో ప్రముఖ రాజకీయ నాయకులే ధాన్యం దళారుల అవతార ఎత్తడంతో వారి ప్రలోభాలకు లొంగిపోయి అధికారులు ఉద్దేశపూర్వకంగానే దాన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని అన్నారు.ప్రతి ఏటా మండల అధికారులు వాయిల సింగారంపై వివక్షత చూపటం జరుగుతుందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు కళ్ళు తెరిచి యుద్ధపాతిపదికన రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.మండల వ్యాప్తంగా వరి పంట ఉత్పత్తిలో వాయిల సింగారం గ్రామమే ప్రథమ స్థానంలో ఉంటుందని అత్యధిక ధాన్యం ఇక్కడినుండే రైతులు పండిస్తున్నప్పటికీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం పట్ల అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకొని ప్రభుత్వం నిర్ణయించిన సరైన గిట్టుబాటు ధర తమకి అందేలా చూడాలన్నారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది

- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబొయిన సుధాకర్

**శాలిగౌరారం, విశాలభారతి:**

మండల పరిధిలోని మాధారం గ్రామంలోని రామ సముద్రం నుంచి దిగువన రైతులకు సోమవారం సాగునీరు విడుదల చేశారు. నల్గొండ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుందన్నారు. రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు రైతులు పండించిన ప్రతి దారుణప్పగింజలు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఇరిగేషన్ ఏఈ రాములు మాట్లాడుతూ చెరువులను నింపి రైతులకు సాగునీటిని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నోముల జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తోటకూరి పరశురాం,పంచాయితీ కార్యదర్శి రాజేందర్,మాజీ గ్రామ సర్పంచ్ మాచర్ల శ్రీలత శ్రీను,రావుల వెంకన్న,మెండే నిరంజన్,గుడిసె శీను,బత్తుల రమేష్,ఊటుకూరి సైదులు, మెండే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి అన్నం పెట్టలేనివాడు పిన్నికి పట్టుచీర కొనిస్తాడా..?

**నరసింహులపేట, విశాలభారతి:**



మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జనుకుల రమేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు ప్రజ ధనాన్ని లూటీ చేసి ఇప్పుడు ప్రజా సమస్యలపై మాట్లాడటం హాస్యకరమని అన్నారు. గత ప్రభుత్వంలో నేరెళ్ల బాధితులను ఎంత క్రూరంగా హింసించారో మర్చిపోయారా. ఖమ్మంలో రైతులు మిర్చికి గిట్టుబాటు ధర లేదని ప్రశ్నించినప్పుడు రైతులని ఉగ్రవాదుల్ని బంధించినట్టు సంకెళ్లతో బంధించడం జైల్లో పెట్టడం మర్చిపోయారా. తమను ఎదిరించి ప్రశ్నించిన వారిని రాజకీయ నాయకులతో సహా భూస్థాపితం చేసిన కేటీఆర్ ఇవ్వాళ ప్రజల సమస్యలపై పోరాటం చేయడం పోచమ్మ ముందు పొట్టేలు బలి ఇవ్వడం అని తీవ్రంగా మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రి లింగారెడ్డి, పి ఎ సి ఎస్ డైరెక్టర్ రజినీకాంత్, యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్, వెంకన్న, అనిల్, యాదగిరి, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మునగనూరులో ప్రాచీగిరి ఆలయ నిర్మాణం

- పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి...
- భూమిపూజ చేసిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మునగనూరులోని గుట్టపై పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి భూమిపూజ చేశారు. రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి భూమిశుద్ధి కార్యక్రమంలో మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి తూర్పు భాగాన ఉన్న మునగనూరులోని కొండపై వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నందున... దీనికి ప్రాచీగిరి నామకరణం చేసినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, భువనగిరిలోని స్వర్ణగిరి టెంపుల్ మాదిరిగా ప్రాచీగిరి ఆలయం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఇక్కడ ఆలయ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నా... ఇప్పుడు ఆ సమయం రావడం ఆనందంగా ఉందని తెలిపారు. సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క భీంరెడ్డి, మల్‌రెడ్డి యాదిరెడ్డి, అభిషేక్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కౌన్సిల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్క శివలింగం గౌడ్, కాకుమాను సునీల్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధన్‌రాజ్, గుత్తా వెంకట్‌రెడ్డి, నక్కా శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, వాసు, డా.రాగ్యా నాయక్ , కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ భిక్షపతి, ఏఈ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వీ.ఆర్.ఏ మృతి


**వాజేడు, విశాలభారతి:**

మండల పరిధి కృష్ణాపురం గ్రామపంచాయతీలో వీఆర్ఏ గా పనిచేస్తున్న ఎస్.కె నన్నేమియా ( 55 ) గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో హఠాత్తుగా మృతి చెందాడు. ఆయన మృతి చెందటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై ఏడుస్తున్నారు.



# మానసిక ఆరోగ్యానికి ధ్యానం, వ్యాయామం అవసరం

- గీతం అధ్యాపకులకు సూచించిన మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్



మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం ధ్యానం, శారీరక వ్యాయామం, సామాజిక కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడంతో పాటు జీవన సమతుల్యతను కొనసాగించాలని.. తద్వారా సానుకూల దృక్పథంతో ముందుకు సాగిపోవచ్చని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మానసిక ఆరోగ్య శిక్షకుడు రాహుల్ మండల్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెంటార్లకు 'అవగాహన ద్వారా సాధికారత - మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్స శిక్షణ' అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. మానసిక ఆరోగ్యంపై అవగాహనను కల్పిస్తూనే, దాని బహుముఖ స్వభావాన్ని రాహుల్ ఆవిష్కరించారు. ఇది మన మనస్సు యొక్క కలయికగా ఆయన అభివర్ణిస్తూ, ఇందులో ఆలోచనలు, భావాలు, సామాజిక స్వభావాలు ఉంటాయన్నారు. ఇంటెలిజెన్స్ కోషెంట్ (ఐక్యూ), ఎమోషనల్ కోషెంట్ (ఈక్యూ), సోషల్ కోషెంట్ (ఎస్ క్యూ)ల గురించి వివరిస్తూ, వర్తమాన సమాజంలో ఈక్యూ, ఎస్ క్యూలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఎత్తిచూపారు. ఈ ఫ్రేమ్ వర్క్ ల ప్రకారం మానసిక ఆరోగ్యం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలని చెప్పారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఆరోగ్య సవాళ్లను గుర్తించడానికి, ప్రతిస్పందించడానికి తగిన నైపుణ్యాలు సమకూర్చుకునేలా అధ్యాపకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా రాహుల్ ఉపన్యసించారు. మానసిక కుంగుబాటుకు సంబంధించిన సంకేతాలు, లక్షణాలను గుర్తించడంలో అధ్యాపకులు అప్రమత్తంగా ఉండాలని, తగిన విధంగా స్పందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. గీతం ప్రాంగణం లోపల, వెలుపల ఉన్న సహాయక సేవలను విద్యార్థులకు ఎలా సూచించాలో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు.

శారీరక, విద్యా, ప్రవర్తన, భద్రత, అత్యవసర సంకేతాలతో సహా విద్యార్థి బాధపడుతున్నట్టు సూచించే కీలక సూచికలను రాహుల్ మండల్ వివరించారు. అధ్యాపకుల కోసం ఆయన ఆచరణాత్మక కార్యాచరణ ప్రణాళికను అందించారు. విద్యార్థులతో కలగలుపుగా ఉండాలని, ముందే ఓ అభిప్రాయానికి వచ్చినట్టు కాకుండా సంభాషణలను ప్రారంభించాలని, స్వీయహాని లేదా ఆత్మహత్య ప్రమాదాన్ని అంచనా వేయాలని, అవసరమైనప్పుడు వృత్తిపరమైన సాయం పొందాలని విద్యార్థులను ప్రోత్సహించాలని అధ్యాపకులకు సూచించారు. ఆచరణాత్మక వ్యూహాలతో పాటు, విద్యార్థులు, అధ్యాపకులు.. ఇద్దరికీ స్వీయసంరక్షణ, క్షేమం అభ్యాసాల ప్రాముఖ్యతను కూడా రాహుల్ వివరించారు.

# పోక్సో కేసులో నిందితునికి 20 ఏండ్ల జైలు

- రూ. 25 వేలు జరిమానా
- బాధితురాలికి రూ. 5 లక్షల నష్టపరిహారం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**



పోక్సో చట్టం కేసులో నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు సోమవారం తీర్పునిచ్చింది. యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడ గ్రామానికి చెందిన వరికుప్పల మహేష్ (25) అదే గ్రామానికి చెందిన ఓ బాలికకు (5) చాక్లెట్ ఆశ చూపి అసభ్యంగా ప్రవర్తించి బాలికను గాయపరచాడు. ఇదే విషయమై యాచారం పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదయ్యింది. పోలీసులు దర్యాప్తు చేపట్టి విచారించారు. నేరం రుజువు కావడంతో రంగారెడ్డి జిల్లా కోర్టు పోక్సో చట్టం కింద నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. బాధితురాలికి రూ.5 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు ఇచ్చింది.



# సొంత నిధులతో 200 దేవాలయాలు నిర్మించాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు(అమీన్ పూర్),విశాలభారతి**

నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని, పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా తమ సొంత నిధులతో 200 పైగా దేవాలయాలు నిర్మించామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సిద్ధార్థ కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దేవాలయం పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందరికి మాట్లాడుతూ.. దైవచింతన ద్వారా మానసిక ప్రశాంత కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఈర్ల శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారం వేళ.. ఓంకారేశ్వర దేవాలయంలో అన్నపూజ కార్యక్రమం

- పాల్గొన్న బీ ఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి**



యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఓంకారేశ్వర స్వామి దేవస్థానంలో ఓంకారేశ్వర స్వామి వారికి పంచామృత అభిషేకం, ఫలాభిషేకం, పుష్పాభిషేకం అనంతరం అన్నాభిషేకము (అన్న పూజ) నిర్వహించారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. భక్తులు దర్శించుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు సమర్పించుకుంటున్నారు. మహిళ భక్తులు ఆలయ పరిసరాల్లో కార్తీక దీపాలను వెలిగించారు. ఆలయ పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోయాయి. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థ ధర్మకర్త పప్పు వెంకటశివ కుమార్ కాశ్యపన్ , మడపతి సిద్దేశ్వర పంతులు, గ్రామస్తులు బీఎన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి , కొంగళ్ల జోగి రెడ్డి , బర్ల శ్రీశైలం, వెంకటరెడ్డి ,కంబాలపల్లి రామ్ రెడ్డి,వన్నవాడ మల్లారెడ్డి ,సత్తు మోహన్ రెడ్డి , రుద్రమ్మ, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బత్తిన శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్
- రాయసముద్రం చెరువులో చేప పిల్లల విడుదల

**పటాన్ చెరు, విశాలభారతి**

తెలంగాణలో మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ తెలిపారు. మత్స్యశాఖ అధికారులు, మత్స్యకారులతో కలిసి సోమవారం రామచంద్రపురం పరిధిలోని రాయసముద్రంలో కార్పొరేటర్ పుష్ప 38,000 చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేప పిల్లలు పెంపకం ద్వారా మత్స సంపద పెరుగుతుందని చెప్పారు. దీంతో ఉపాధి లభించి మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఈశ్వర్ కపూర్, నవీన్ గౌడ్, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, చిగురు శ్రీను, గాంధీ శ్రీను, పీటర్, శామ్యూల్ వినయ్, కావలి నగేష్, కావలి శ్రీరాములు, ఎల్వర్తి మల్లేష్, శాంతమ్మ, రంజీ, శ్రీకాంత్, సామ్రాట్, రాజేష్, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

# బాక్సింగ్ లో పోటీలో విజేతలు నరేందర్, స్వప్నిల్

**సికింద్రాబాద్ ,విశాలభారతి:**



హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో 68వ, ఎస్.జి.ఎఫ్ అండర్ 14 , అండర్ 17 ,అండర్ 19, విభాగాల్లో బాయ్స్ ,అండ్ గర్ల్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ బాక్సింగ్ టోర్నమెంట్ 2024 2025 పోటీలు సౌత్ లాలగూడా లోని,రైల్వే మిక్స్డ్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ పోటీల్లో సుక్క నరేందర్ నిరవ్ అండర్ 14 , 30 నుండి 32 కేజీల విభాగం లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందారు. ఇతను 7వ,తరగతి అభ్యసిస్తున్నారు. అండర్ 17 విభాగం ,44 నుండి 46 కేజీల విభాగం లో కుమ్మరి రమేష్ స్వప్నిల్ ఈ పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకివడం తో పాటుగా ఓవరాల్ బెస్ట్ బాక్సర్ అవార్డ్ దక్కించుకున్నారు. స్వప్నిల్ ప్రస్తుతం 9వ,తరగతి అభ్యశిస్తున్నారు. ఈ ఇద్దరు ఐవి రావు బాక్సింగ్ అకాడమీలో కోచ్ లు యం. సత్యనారాయణ, ఎస్.గోపాల్ నరేందర్ , శిక్షణపొందుతున్నారు.గతంలో పలు మెడల్స్ గెలుపొందారు.పలువురు క్రీడాకారులు, బాక్సింగ్ ప్రియులు వీరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే

**శాలిగౌరారం, విశాలభారతి:**

ప్రతి ఒక్కరు దైవభక్తి పెంపొందించుకున్నప్పుడే మానసిక ప్రశాంతతతో సన్మార్గంలో నడుస్తారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. సోమవారం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలోని శ్రీ పార్వతి శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో శివమాల ధరుల మహా పడి పూజ కార్యక్రమం భక్త జనం మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు.మాజీ గాదరి కిషోర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల ధరులు నిష్టగా పూజలు చేసి భగవంతుణ్ణి ఆశీసులు పొందాలన్నారు. స్వాములు భజన భక్తి పాటలతో పడి పూజను వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయధర్మకర్త వావిలాల రామలింగయ్య శర్మ,పడిపూజ నిర్వాహకులు భూపతి ఉపేందర్ గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఐతగోని వెంకన్న గౌడ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండ్లపెల్లి రవీందర్, గురుస్వాములు కట్టంగూరి వెంకన్న,ముత్యాల బిక్షం, కొండ జానయ్య నాయకులు మాదగోని నాగయ్య, భూపతి వెంకటేశ్వర్లు, రాగి దావీదు, బొడ్డు పరమేష్, ఎడ్ల శేఖర్ రెడ్డి, కట్టంగూర్ వెంకన్న, కొంపెల్లి వెంకన్న, బోడిగే నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనుల పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల

**నాచారం,విశాల భారతి:**



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్, పిట్టల బస్తీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం టీస పీడీసీల్ ఏఈ నాగరాజు కలిసి బస్తీలో కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు మరియు ఒరిగిన విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. విద్యుత్ ఏఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, స్థానిక నాయకులు, నెమలి రవి, వాసుగౌడ్, చెరుకు నాగరాజు, మధుసూదన్, భారతి, మెండ రఘు, మహేష్, అంజన్న, రాములు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు అక్కేనపల్లి విద్యార్థులు

**నల్గొండ, విశాలభారతి:**



జిల్లా కేంద్రంలో ఈనెల 21న మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా హాకీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కే నపల్లి విద్యార్థులు మంచి ప్రదర్శన కనబరిచి, ఎస్ జి ఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నడింపల్లి వెంకటేశం తెలిపారు.ఈ పోటీలు కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ లో ఈనెల 29 నుండి డిసెంబర్ 1 వరకు జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎండి ఇమామ్ కరీం సోమవారం తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామ మాజీ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పాఠశాలలను తనిఖీ చేసిన విద్యాధికారి

**పాలకీడు, విశాలభారతి:**

మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఎంపిపిఎస్ హనుమయ్య గూడెం, మరియు చెరువు తండ పాఠశాలను సోమవారం సందర్శించారు. సందర్శనలో భాగంగా సోమవారం విద్యార్థిని ,విద్యార్థులతో మరియు ఉపాధ్యాయులతో ఇంటరాక్ట్ అయ్యారు. వివిధ రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం అత్యంత నాణ్యతగా ఉండాలి అని వంటగది ఏజెన్సీ వారితో మాట్లాడారు. హాజరు శాతం 100 శాతం వుండాలని సూచన చేశారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచాలని మరియు ఉపాధ్యాయులుకి వివిధ అంశాలపై, సూచనలు సలహాలు ఇచ్చారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక





## పుష్ప 2 చెన్నై వైల్డ్ ఫైర్ ఈవెంట్ లో కిస్సిక్ సాంగ్ విడుదల

సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై డిసెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న భారీ బడ్జెట్ చిత్రం పుష్ప 2. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా రష్మిక మందన్న కథానాయకగా 2021లో ప్రేక్షకులు ముందుకు వచ్చి ఎంతో పెద్ద విజయం సాధించిన 'పుష్ప ది రైజ్' సినిమాకు సీక్వెల్ గా 'పుష్ప ది రూల్' రానుంది. సుమారు మూడు సంవత్సరాల తర్వాత రానున్న ఈ సీక్వెల్ పై ప్రేక్షకులకు, అభిమానులకు భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టీజర్ అలాగే పాటలు ఎంతో బజ్ తెప్పించాయి. ఇటీవలే పాట్నాలో ట్రైలర్ లంచ్ చేయడం జరిగింది. దేశంలోనే అతిపెద్ద ట్రైలర్ లాంచ్ ఈవెంట్ గా సుమారు మూడు లక్షల మందికి పైగా హాజరవుతూ ఈవెంట్ నిలిచింది. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కావడంతో ఈ చిత్రానికి సంబంధించిన ఈవెంట్స్ దేశవ్యాప్తంగా చేయడానికి చిత్ర బృందం నిర్ణయించుకుంది. అదే సందర్భంగా ఈరోజు తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో వైల్డ్ ఫైర్ ఈవెంట్ ను నిర్వహించడం జరిగింది. చెన్నైలోని సాయి రామ్ ఇంజనీరింగ్ కళాశాలలోని లియో ముత్తు ఇండోర్ స్టేడియం ఆవరణలో ఈ భారీ స్థాయి ఈవెంట్ ను చేయడం జరిగింది. ఇదే ఈవెంట్లో నటి శ్రీలీల తాను పర్ఫార్మ్ చేసిన స్పెషల్ సాంగ్ అయినటువంటి లాంచ్ చేయడం జరిగింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాట్లాడుతూ... "ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారం. తమిళ ప్రజలందరికీ నా నమస్కారాలు. జీవితంలో నేను మర్చిపోలేని రోజుగా ఈరోజును నేను గుర్తుపెట్టుకుంటాను. నేను సుమారు 20 ఏళ్లుగా సినిమా చేస్తున్నాను. సినిమాలకు ప్రమోషన్లు చేస్తుంటాము. ప్రత్యేకంగా పుష్పాకు అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ రావడంతో దేశంలో తిరుగుతూ ప్రమోషన్ చేస్తున్నాము. ఎక్కడికి వెళ్ళినా కూడా చెన్నైకి వచ్చినప్పుడు వచ్చే ఫీల్ వేరు. చెన్నై తో నాకు ఒక ఎమోషనల్ అటాచ్మెంట్ ఉంటుంది. నా తొలి 20 ఏళ్ల జీవితాన్ని చెన్నైలో నేను గడిపాను. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటున్నారా, ఫైర్ అనుకుంటున్నారా, వైల్డ్ ఫైర్'. డిసెంబర్ 5తేదీన ప్రపంచవ్యాప్తంగా మీ ముందుకు రాబోతున్నాను. నా జీవితంలో అంత వైల్డ్ గా ఇంకా ఎప్పుడు పని చేసి ఉండను. అలాగే ఇక్కడికి వచ్చినటువంటి ప్రతి ఒక్క అతిథికి పేరుపేరునా నా ధన్యవాదాలు. నేను ఎంతగానో ఇష్టపడి చెన్నైలో ఈ ఫంక్షన్ పెట్టాలని అనుకున్నాను. నేను ఇప్పుడు కచ్చితంగా తమిళ్ లోనే మాట్లాడడానికి కారణం ఏంటంటే నేను ఈ మట్టికి ఇచ్చే గౌరవం అది. నేను మాట్లాడిన వాటిలో ఏమైనా తప్పిదాలు ఉంటే నన్ను క్షమించమని కోరుకుంటున్నాను. చిన్నపాటి తప్పులు ఉన్నా కూడా నాకు ఇష్టం ఉండదు. ఎందుకంటే నేను భాషను గౌరవించే వ్యక్తిని. నన్ను మీరు క్షమిస్తారని అనుకుంటున్నాను. ఎందుకంటే మీరు ఏంటో నాకు తెలుసు. అలాగే మీ అంత మంచి యాంకర్ ను నేను ఇంతవరకు చూడలేదు. చాలా బాగా ఈవెంట్ ను హోస్ట్ చేశారు. మీ ప్రేమకు, మీ అభిమానానికి మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీకు ఈ నేలకు మరొకసారి నా ధన్యవాదాలు" అన్నారు.



## 'సంక్రాంతికి వస్తున్నాం' బ్యూటీఫుల్ సాంగ్ షూటింగ్

మచ్ అవైటెడ్ క్రేజీ ఎంటర్టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' మేకర్స్ రీసెంట్ గా అనౌన్స్ చేసినట్లుగా జనవరి 14న సంక్రాంతికి విడుదల కానుంది. విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ డైరెక్టర్ అనిల్ రావిపూడి, ప్రతిష్టాత్మక బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సక్సెస్ ఫుల్ కాంబినేషన్‌లో ఈ చిత్రం రూపొందుతోంది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు ముందే హ్యూజ్ బజ్‌ని సృష్టిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం షూటింగ్ చివరి దశలో ఉంది, టీం ప్రస్తుతం వెంకటేష్, అతని ఎక్స్ గర్ల్ ఫ్రెండ్ పాత్ర పోషించిన మీనాక్షి చౌదరిపై ఒక బ్యూటీఫుల్ సాంగ్ ని చిత్రీకరిస్తోంది. డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన లొకేషన్లలో ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించగా, అనంత శ్రీరామ్ సాహిత్యం అందించారు. భాను మాస్టర్ ఈ పాట కొరియోగ్రఫీని పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో యూనిట్ ఈ పాటను మాత్రమే చిత్రీకరిస్తోంది.

## ఉజ్జయిని మహాకాళేశ్వర్ టెంపుల్ సాక్షిగా 'కన్నప్ప'రిలీజ్ డేట్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా భారీ ఎత్తున 'కన్నప్ప' మూవీ రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. భారీ బడ్జెట్ కేటాయించి డా.మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్లు, గ్లింప్స్, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప టీం ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకుంటున్న సంగతి తెలిసిందే. కన్నప్ప రిలీజ్ అయ్యేలోపు ఈ పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకుంటామని విష్ణు మంచు చెప్పారు. ఈ క్రమంలో ఉజ్జయినీ మహాకాళేశ్వర్ దేవాలయంలో కన్నప్ప రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. కన్నప్ప మూవీని 25 ఏప్రిల్, 2025న భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రానికి హాలీవుడ్ టెక్నీషియన్లు పని చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందించారు. న్యూజిలాండ్ అందాలను తెరపై ఆవిష్కరించి.. కన్నప్పతో గ్రాండ్ విజువల్ ట్రీట్ ఇచ్చేందుకు ప్లాన్ చేశారు. ఇకపై కన్నప్ప నుంచి వచ్చే అప్డేట్‌లు ప్రేక్షకుల్లో మరింతగా అంచనాల్ని పెంచనున్నాయని చిత్రయూనిట్ తెలిపింది.

## 'రౌడీ వేర్' బ్రాండ్ కు "ఔట్ లుక్ ఇండియా బిజినెస్ అవార్డ్"

స్టార్ హీరో విజయ్ దేవరకొండ రౌడీ వేర్ బ్రాండ్ మరో గౌరవాన్ని దక్కించుకుంది. యూత్ లో ఈ బ్రాండ్ కున్న ప్రత్యేకత అందరికీ తెలిసిందే. తాజాగా ఔట్ లుక్ ఇండియా నిర్వహించిన బిజినెస్ అవార్డ్స్ 2024లో ఐకానిక్ ఇండియన్ స్ట్రీట్ వేర్ బ్రాండ్ అవార్డ్ రౌడీ వేర్ బ్రాండ్ గెల్చుకుంది. విజయ్ దేవరకొండ తరుపున ఆనంద్ దేవరకొండ ఈ అవార్డ్ ప్రదానోత్సవంలో పాల్గొని బహుమతి స్వీకరించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. రౌడీ వేర్ ను ఐకానిక్ బ్రాండ్ గా మార్చిన రౌడీస్ తో పాటు తన రౌడీ వేర్ టీమ్ కు విజయ్ దేవరకొండ థ్యాంక్స్ చెప్పారు. ఇలాగే సక్సెస్ ఫుల్ గా రౌడీ వేర్ ను ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. స్టైలింగ్, మేకోవర్ లో తనకున్న ప్యాషన్ తో రౌడీ వేర్ బ్రాండ్ ను ఎప్పటికప్పుడు సరికొత్తగా యూత్ కు రీచ్ చేస్తున్నారు విజయ్ దేవరకొండ.




## నేనంటే తనకు అస్సలు పడదు

అందం, అభినయ సామర్థ్యం రెండూ దండిగా ఉన్న కథానాయిక అషికా రంగనాథ్. కలిసొచ్చే అదృష్టం కోసం కళ్లలో దీపాలు పెట్టుకొని మరీ ఎదురు చూస్తున్నది ఈ కన్నడ కస్తూరి. సిద్ధార్థ్‌కి జోడీగా ఈ అందాలభామ నటించిన 'మిస్ యు' సినిమా ఈ నెల 29న విడుదల కానుంది. ఎన్.రాజశేఖర్ దర్శకత్వంలో సామ్యూల్ నిర్మించిన ఈ చిత్రంపై అషికా ఎంతో ఆశ పెట్టుకున్నది. ఇటీవల ఈ సినిమా గురించి తను మాట్లాడుతూ 'ఇందులో నా పేరు సుబ్బులక్ష్మి. సిద్ధార్థ్ పేరు వాసుదేవ్. నేనంటే తనకు అస్సలు పడదు. కానీ.. అనుకోకుండా నా ప్రేమలో పడిపోతాడు. కారణం ఏంటో తెరపైనే చూడాలి.' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్. ఇంకా మాట్లాడుతూ 'నేను ఎలాంటి పాత్రలనైతే ఇష్టపడతానో.. అలాంటి పాత్ర సుబ్బులక్ష్మి. తను ఇన్నోసెంట్. పక్కా ట్రెడిషనల్. ఓ విధంగా ఇది సుబ్బులక్ష్మి కథే. ఇంతటి మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు రాజశేఖర్‌కీ, హీరో సిద్ధార్థ్‌కీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా.' అని తెలిపింది అషికా.



## 'ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్' యువ పురస్కారానికి ఎంపికైన మంగ్లీ



తెలుగు వారికి మంగ్లీ పేరుకు పెద్దగా పరిచయం అక్కర్లేదు.. సింగర్ గా బాగా పాపులర్ అయ్యింది.. తన ప్రత్యేకమైన గొంతుతో అందరిని ఆకట్టుకుంటుంది. ముందు ప్రైవేట్ సాంగ్స్ తో మొదలుపెట్టిన ఇప్పుడు ఒక రకంగా చెప్పాలంటే తెలుగు సినీ ఇండస్ట్రీలో మంగ్లీ హవా సాగుతోంది. ఫోక్, డివోషనల్, ఐటెం సాంగ్స్ కి ఆమె పెట్టింది పేరు. క్లాస్, మాస్ అనే తేడా లేకుండా ప్రతి సాంగ్ లో తన మార్క్ చూపిస్తుంది.. సింగర్ అయ్యాక వరుస ఆఫర్స్ తో స్టార్ సింగర్ అయింది. ఇక మంగ్లీకి సొంతగా యూట్యూబ్ ఛానల్ ఉంది. అందులో రకరకాల పాటలను పాడుతూ క్రేజ్ సొంతం చేసుకుంది.. గత కొన్నేళ్లుగా మంగ్లీ టాలీవుడ్ లో సత్తా చాటుతుంది. జార్జి రెడ్డి మూవీలోని రాయల్ ఎన్ఫీల్డ్ సాంగ్ మంగ్లీకి మంచి పేరు తెచ్చింది. అనంతరం అల వైకుంఠపురంలో రాములో రాములా, లవ్ స్టోరీ చిత్రంలోని సారంగదరియాతో పాటు అనేక సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఆమె తో పాడించిన పాటలు జనాలను తెగ ఆకట్టుకుంటున్నాయి.. దాంతో సినీ దర్శకులు ఆమెతో పాట పాడించాలని ఫిక్స్ అవుతున్నారు. సంగీత ప్రపంచంలో ఆమె అందుకున్న విజయాలకు గానూ ఇటీవలే సంగీత నాటక అకాడమీ నుంచి 'ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్' యువ పురస్కారానికి ఎంపికైంది. ఆమె ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అతిరథ మహారథుల సమక్షంలో అందుకున్నారు. అంచెలంచెలుగా ఎదుగుతున్న సత్యవతీ చౌహాన్ అలియాస్ మంగ్లీ ఆడబిడ్డలందరికీ ఆదర్శంగా నిలుస్తున్నది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

## 'వికటకవి' చూసి నాకు గర్వంగా అనిపించింది..

### ప్రెస్ మీట్‌లో నిర్మాత రామ్ తాళ్లూరి



నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి వికటకవి వెబ్ సిరీస్‌ను నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ ZEE5 నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ చేయనుంది. ఈ క్రమంలో సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చారు. ఈ నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ.. 'ఈ కథను నాకు సాయి తేజ్ నాకు రెండేళ్ల ముందే చెప్పాడు. అప్పుడు ఫీచర్ ఫిల్మ్ అనుకున్నాం. కానీ జీ5 వల్ల ఇది వెబ్ సిరీస్‌లా మారింది. అద్భుతంగా ఈ వెబ్ సిరీస్‌ను జీ5 నిర్మించింది. కంటెంట్ చూసి నాకు చాలా గర్వంగా అనిపిస్తోంది. దర్శకుడు ప్రదీప్‌కు చాలా మంచి పేరు వస్తుంది. చాలా పెద్ద స్థాయికి వెళ్తాడు. సాగర్, మహేంద్ర ఇలా అందరూ కష్టపడి చేశారు. నరేష్ చాలా మంచి వ్యక్తి. ఆయనకు మంచి విజయాలు దక్కాలి. మేఘా ఆకాష్ అద్భుతంగా నటించారు. టీం అందరికీ ఆల్ ది బెస్ట్. జీ5లో నవంబర్ 28న ఈ సిరీస్‌ను అందరూ చూడండి' అని అన్నారు. నరేష్ అగస్త్య మాట్లాడుతూ.. 'జీ5లో నేను పసుపు కుంకుమ సీరియల్ చేశాను. ఇప్పుడు లీడ్‌గా వెబ్ సిరీస్‌లు చేస్తున్నాను. రామ్ తాళ్లూరి గారితో పని చేయడం ఆనందంగా ఉంది. దేశ్ రాజ్ పట్టు పట్టి నాకు ఈ పాత్రను ఇచ్చారు. పరువు వెబ్ సిరీస్ చూసి నన్ను అనుకున్నందుకు థాంక్స్. షోయబ్ మా అందరినీ అద్భుతంగా చూపించారు. ఇంత క్వాలిటీతో తెలుగులో ఓ సిరీస్ రాలేదనిపించింది. మా ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ అద్భుతంగా సెట్స్ వేసి ఇచ్చారు. డైరెక్టర్ పక్కనే కూర్చుని అన్నీ గమనిస్తుంటారు. మేఘా ఆకాష్ గారితో పని చేయడం సంతోషంగా ఉంది. చాలా చక్కగా నటించారు. ప్రదీప్ గారు అద్భుతంగా తెరకెక్కించిన ఈ వెబ్ సిరీస్ నవంబర్ 28న జీ5లో రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. మేఘా ఆకాష్ మాట్లాడుతూ.. 'సాయి తేజ గారు అద్భుతంగా ఈ కథను రాశాను. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన ప్రదీప్ గారికి థాంక్స్. ప్రదీప్ గారి డైరెక్షన్ టీం ఎంతో సహకరించింది. నరేష్ గారితో పని చేయడం ఆనందంగా ఉంది. ఆయన చాలా మంచి వ్యక్తి. వికటకవి నవంబర్ 28న జీ5లో రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.